సంపుటం 18 సంచిక 174 రిజిస్టరు నెం- H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 4—7—1960 సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101188

విశాఖపట్నం బీచ్ అభివృద్ధి పథకం

10 లక్షల స్కీంకోసం 1 లక్ష అడ్వాన్స్‌గా ప్రభుత్వ మంజూరీ

హైదరాబాదు, జులై 3

విశాఖపట్నం బీచ్‌ని అభివృద్ధిపరిచే నిమిత్తం విశాఖపట్నం మున్సిపాల్టీ 10 లక్షల పథకాన్ని ప్రారంభించింది. బీచ్‌రోడ్ విశాలం చేయడానికి, అవసరమైనచోట్ల కల్వర్టులు నిర్మించడానికి కూడా తలపెట్టారు. ఈ పథకం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష రూపాయలు మున్సిపాల్టీకి అడ్వాన్స్‌గా యిచ్చింది; పని సాగుతున్నది.

జపాన్ పద్ధతి ఉద్యానాలతో "కిద్వాయ్ కాటేజ్" అభివృద్ధి

హైదరాబాదు, జులై 3: రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం మధ్యలో ఉన్న వ్యవసాయ శాఖ విశ్రాంతి గృహం "కిద్వాయ్ కాటేజ్"ను 6 లక్షల ఖర్చుతో అభివృద్ధిపరచి వాహ్యాళి కేంద్రంగా మార్చబోతున్నారు. విశ్రాంతి గృహాన్ని విస్తరించి జపాన్ పద్ధతిలో ఉద్యానాల్ని చేయాలని తలపోయబడింది. ప్రస్తుతం ఒక భారత ప్రభుత్వాధికారి జపాన్‌లోని వివిధ నగరాలలోగల ఉద్యానాల తీరు తెన్నులను పద్ధతుల్ని యిందు నిమిత్తం పరిశీలిస్తున్నారు. ఆయన తిరిగి వచ్చిన తరువాత ఆయనతో సంప్రదింపులు సాగుతాయి.

ఉత్తర సరిహద్దుల్లో నేపాల్ బలాల సమీకరణ

గుజరాత్‌లో అధిక వర్షాలు, వరదలు

చౌకిలో 6 గురి మృతి 500 మందికి నిరాశ్రయత

రాజ్‌కోట్, జులై 3

అధిక వర్షాలు వరదలవల్ల జునాగఢ్ జిల్లాలోని చౌకి పట్టణంలో 6 గురు చనిపోయారు వందల గుడిసెలు కూలిపోయాయి.

చౌకిలోని టి. బి. ఆస్పత్రిలో పని చేసే కాంపౌండరుయొక్క భార్య, ముగ్గురు పిల్లలు చనిపోయిన వారిల్లో కలరు. పట్టణపు పల్లపు ప్రాంతాలలో ఏడు అడుగులలోతు వరదలు రాగా ఆ ప్రవాహంలో ఈ నల్గురు కొట్టుకొనిపోయారు. ఈ వరదల్లోనే ఒక ముదుసలి ఒక యువకుడు కొట్టుకొనిపోయి అసువులు బాశారు. జునాగఢ్, రాజ్‌కోట్ మరియు రాజ్‌కోట్-భావనగర్ మధ్య రైళ్ళ రాకపోకలకు అవరోధం ఏర్పడినది. పలు చోట్ల రైల్వేలైనుకు గండ్లు ఏర్పడినవి. చౌకి ప్రాంతంలో పిల్లనదులు పొంగులువారి ప్రవహిస్తున్న విచౌకి స్టేషన్ యార్డులో 19 గూడ్సుబండి వాగెన్లు పట్టాలు తప్పినవి. చౌకి చాంపరినర ప్రాంతంలో 500 మంది ఇండ్లు లేకుండా అయినారు. జునాగఢ్ జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు సహాయతా పనులు చేయించడానికై వచ్చారు. గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతాగూడా ఈ ప్రాంతాన్ని పర్యటించారు.

షిల్లాంగ్‌లో 144 సెక్షన్

షిల్లాంగ్, జులై 3

షిల్లాంగ్ మున్సిపల్ ప్రాంతంలో కొందరు కత్తితో పొడవబడటం కొట్టబడటంవల్ల డిప్యూటీ పోలీస్ కమిషనర్ 144 సెక్షన్‌ను అమలు పరచారు. ఈ ఉత్తర్వును అనుసరించి ఐదుగురులేక అంతకన్నా ఎక్కువ మంది సమావేశమవడానికి ఊరేగింపు తీయడానికి ప్రదర్శనల జరుపడానికి వీలులేదు.

మాల్టా ప్రజల అభీష్టం

వాలెటా, జులై 3

బ్రిటిష్ కాలనీగా మాల్టాఉండిపోవడంకంటె ఆకలితో మలమల మాడిపోవడానికైనా తాము సిద్ధమేనని మాల్టాప్రజలు ఒక తీర్మానంలో తమ అభిప్రాయాన్ని స్పష్టీకరించారు.

అరగంటలో 18 చెట్లు పడగొట్టే రంపాలు

లండన్, జులై 3

అరగంటలో 18 చెట్లను పడగొట్టడానికి పనికివచ్చే విద్యుచ్ఛక్తి రంపాలను యార్క్‌షైర్‌లో జరిగిన అటవీ పరికరాల ప్రదర్శనలో చూపించారు 6 హెచ్. పి. ఇంజన్‌తో పనిచేస్తాయి యీ రంపాలు. రంపాలంటే మామూలుగా మనం చూచేరంపాలు కావు యంత్రమన్నమాట. ఒక కోణంలో ఓ వాయుపూరిత పరికరం చెట్లమీదికి పోయి కోస్తుంది.

నర్రెలోని లన్డెల్ లిమిటెడ్ తయారుచేసిన యంత్రం పొదలనూ, చెత్త మొక్కలనూ చాలా త్వరగా పీకేసి భూమిని చదును చేయడానికి పనికి వస్తుంది. ఒక మట్టానికి సమంగా పచ్చిక బయళ్ళను కత్తిరించడంవంటి చాలా పనులకు ఉపయోగపడుతుంది. కొత్తరకం తేలిక రేడియో "హెడ్ ఫోన్లు"- ప్రధానముగా అస్పత్రులలో వాడడానికి ఉపయోగపడే కొత్తరకం తేలిక రేడియో హెడ్‌ఫోన్‌ను స్టాఫర్డ్‌షైర్‌లోని హాడ్లీ టెలిఫోన్-సౌండ్ సిస్టమ్స్ లిమిటెడ్ తయారు చేసింది. ఒకటన్నర పౌన్సుల బరువుంటుంది. డాక్టర్ల స్టెతస్కోప్ మాదిరిగా ఉంటుంది. తలకు తగిలించుకుంటే ఉరుకుష్టంగాగానీ, బరువుగాగాని ఉండదు. క్రిందపడినా పగలదు. వాడుకలో ఉన్న హెడ్‌ఫోన్లకంటే బాగా పని చేస్తుంది.

పాక్ భవిష్యత్ రాజ్యాంగరచన

అధ్యక్ష పద్ధతి కావాలనేవారికి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వాదులకూ స్పర్థలు

రావల్పిండి, జులై 3

పాకిస్తాన్ భవిష్యత్ రాజ్యాంగమునుగూర్చి తమ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రజలను మలచుకొనడానికి కొందరు చేస్తున్న ప్రచారపు విధానాన్ని పాకిస్తాన్ మార్షల్‌లా అధికారులు దోషపూరితంగా ఉన్నదని ఖండించారు. ఇట్టి ప్రచారం మార్షల్‌లానిబంధనలప్రకారం అక్షేపణీయమైనదని దీనిని ప్రభుత్వం ఏమాత్రం సహించదని హెచ్చరింపబడినది.

పాక్ రాజ్యాంగాన్ని కొన్ని అభిప్రాయాలకు అనుగుణంగా ప్రచారాన్ని జరుపుకొనడం పరోక్షంగా రాజకీయపార్టీల ఉనికికి దోహదమివ్వడమేనని ఇందువల్ల మార్షల్ లా నిబంధనల ఉల్లంఘించినట్టుకాగలదని పాక్ విదేశాంగమంత్రి మంజూర్ ఖాదర్ ఒక హెచ్చరికను చేశారు.

పాక్ రాజ్యాంగ రచనా సంఘం తనుజారీచేసిన ప్రశ్నావళికి జూన్30వ తేదీలోగా సమాధానాల పంపాలని కోరినది. ఈఅంశం రాజ్యాంగరచనా సంఘానికి సంబంధించినది కావున ప్రభుత్వం ఈ వ్యవహారంలో అనగా పాక్ రాజ్యాంగాన్ని గూర్చి జరిగే వివిధరకాల ప్రచారం అభిప్రాయాల ప్రకటనగూర్చి ఎట్టిచర్యల తీసుకొనలేదు ఇప్పుడు ప్రశ్నావళికి సమాధానాలుపంపే వ్యవధి ఈనెలకు గూడా పెంచబడినది. ప్రభుత్వమును నిర్వహిస్తున్నవారు అధ్యక్షపద్ధతి పరిపాలనను కోరుతుంటే ఇతరులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పునరుద్ధరిం బడాలని అంటున్నారు.

పాక్ రాజ్యాంగ రచనా సంఘం తనరిపోర్టును అందించడానికి ఎట్టి కాలపరిమితిని నిర్ణయించలేదు ప్రభుత్వం.

ఏలూరులో పంచవర్ష ప్రణాళికా ప్రదర్శనం

హైదరాబాద్, జులై 3

పంచవర్ష ప్రణాళిక కార్యకలాపాలను వివరించే ఒక ప్రదర్శనం ఏలూరులో ఈనెల 10 వ తేదీనుంచి 16 వ తేదీవరకూ నిర్వహించ బడుతుంది. కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వ శాఖ తాలూకు వ్యాపార ప్రకటనలు పశుప్రచారశాఖ తాలూకు చిత్తూరులోని ప్రదర్శనల విభాగంపై ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రణాళిక కార్యకలాపాలను ప్రజలకు వివరించే పోస్టర్లు, ఫొటోలు యితర దృశ్య పరికరాలు అందులో ప్రదర్శిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రణాళికా వారోత్సవాల సమయంలోనే ఈ ప్రదర్శనం నిర్వహించడానికి వీలుగా తేదీలు నిర్ణయించారు.

గోవధ నిషేధ బిల్లు

కనీసం వచ్చే శాసనసభ సమావేశంలో నైనా ఆమోదింప చేయాలని అభ్యర్థన

హైదరాబాద్, జులై 3

గోరక్షా సమితి కన్వీనర్ లక్ష్మీనారాయణశర్మ ఒక విజ్ఞప్తిలో గోవధ నిషేధ శాసనం త్వరలో చేయబడేలా కాంగ్రెస్ లెజిస్లేటర్లుచూడాలని విజ్ఞప్తి చేశారు. గోవధ నిషేధ బిల్లుకై గత నాలుగు సంవత్సరాల నుండి ఆందోళన కొనసాగుతున్నదని సెలక్టు కమిటీ నివేదికను అందించుటకు 1960 నవంబరు ఆఖరువరకు వ్యవధి ఇవ్వబడినదని ఈ విధముగా ఆలస్యము చేయడమువల్ల ప్రజలకుగల విశ్వాసము సడలగలదని కనీసము శాసనసభ వచ్చే సమావేశంలోనైనా ఈ బిల్లును ఆమోదింపచేయాలని వీరు కోరారు.

జంటనగరాలలో ప్రణాళికా వారం

హైదరాబాద్, జులై 3

ఈ నెల 12 నుండి 18 వరకు ప్రభుత్వము ప్రజల సహకారముతో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ప్రణాళికా వారాన్ని జరుపగలదు.

ప్రభుత్వము అనుసరించే వివిధ అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజలకు ఆసక్తి కల్పించడమే ఈ ప్రణాళికా వారముఖ్యోద్దేశము.

నేడే ప్రారంభము

తుంగా సత్తయ్య

క్లాత్ మర్చంట్

న్యూ తాజ్‌మహాల్ హోటల్ యెదుట, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

అధునాతన సిల్కు, చేనేతచీరెలు బ్లౌజ్‌పీసులు, మిల్ వస్త్రములు.

(A.A) అందరిని ఆహ్వానించుచున్నాము.

ఇటీవలి సంఘటన చైనా భూభాగంలోనే జరిగినట్లు చౌఎన్‌లై వ్రాసినందుకు ఆందోళన

ఇంకా 7 గురు నేపాలీయు లేమైనారో లెక్కతేలనందున ప్రభుత్వ పరిశీలన

ఖాట్మాండు, జులై 3

నేపాల్ ప్రభుత్వం ఉత్తర సరిహద్దుల్లోకి సేనల్ని పంపి రక్షణకై తగు కట్టుదిట్టాలు చేస్తున్నది. గత మంగళవారంనాడు ముస్టాంగ్ ప్రాంతంలో చైనాసేనలు ఒక నేపాలీయుని హత్య చేసి 17 గురిని బందీలుగా కొనిపోయిన సంఘటనవల్ల ప్రజలలో ఏర్పడిన భీతావహ వాతావరణంవల్ల నేపాల్ ప్రభుత్వం రక్షణ చర్యలు గైకొంటున్నది.

ముస్టాంగ్ ప్రాంతంలో జరిగిన సంఘటనపట్ల నేపాల్ ప్రభుత్వము తీవ్ర ఆక్షేపణ తెలుపగా దానికి చైనా ప్రధాని చౌఎన్‌లై పంపిన లేఖ యీ సాయింత్రం నేపాల్ ప్రధానికి చేరిందనీ, దాన్ని ఆయన పరిశీలిస్తున్నారనీ తెలుస్తున్నది.

చైనా ప్రధాని తన లేఖలో నేపాలీయుని హత్యపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ నష్టపరిహారము చెల్లించడానికికూడా చైనా సిద్ధమేనని చెప్పాడుగానీ, బందీలుగా కొనిపోబడిన నేపాలీయుల సంఖ్య 10 మాత్రమే అని పేర్కొన్నాడు. కాని మరో 7 గురు నేపాలీయులుకూడా బందీలైనట్లు నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ కడమ ఏడుగురి విషయమూ చైనా ప్రధాని లేఖలో లేనందుకు నేపాల్ ప్రభుత్వము యీ సంఘటనపై యింకా వివరాలు సేకరిస్తున్నది

ఇంతేకాక యీ సంఘటన తమ చైనా భూభాగంలోనే జరిగిందని చౌఎన్‌లై తన లేఖలో పేర్కొన్నందువల్ల యీ అంశంపట్లకూడా నేపాల్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తున్నది.

శుక్రవారంనాడు నేపాల్ పార్లమెంటులో హోంమంత్రి శ్రీ ఎస్.పి. ఉపాధ్యాయ ఒక ప్రకటనచేస్తూ దేశ భద్రతకు, రక్షణకు అన్నివిధాలా చర్యలు గైకొనబడగలవన్నారు ఈ సంఘటన తరువాత పలువురు అరెస్టయినారు, వారిలో కొందరు ప్రశ్నింపబడిన పిమ్మట విడుదల అయ్యారు.

ముస్టాంగ్ సంఘటన నేపాల్ సరిహద్దు దాటివచ్చి చైనీయులు జరుపలేదనీ చైనా భూభాగంలోనే జరిగిందనీ చైనా ప్రధాని వాదిస్తున్నందున అసలు యీ సంఘటన చైనా భూభాగంలో జరిగిందా లేక చైనా ప్రధాని తమదేశ సరిహద్దును ఇలా పొడిగించాడా అన్న సందేహాన్ని పరిశీలకులు వెల్లడిస్తున్నారు. అయినా నేపాల్ వారే సరిహద్దులు దాటివచ్చారని ఆరోపించబడకపోవడం ఒక శుభ సూచనగానే పరిశీలకులు భావిస్తున్నారు.

నేడే ఖైదీల అప్పగింత

ముస్టాంగ్ సంఘటనలో చైనీయులచే భంపబడిన నేపాలీయుని కళేబరాన్ని, తాము బందీలుగా పట్టుకున్న 10 మంది నేపాలీయుల్ని రేపు(సోమవారం) ఉదయం 8-30లకు (పెకింగ్ కాలమానంమధ్యాహ్నం 12) నేపాల్ అధికారులకు చైనావారు అప్పగిస్తారనీ, నేపాల్ అధికారులుకోరే కనుమకు (సరిహద్దులో) 250 మీటర్లు ఆగ్నేయంగాచేరి వారిని స్వీకరిస్తారనీ యీ రాత్రి తెలియవచ్చింది

గూడ్సుబండికి ప్రమాదం

8వాగెన్‌లు పడుట

మద్రాసు, జులై 3

బెల్గాం-మిరాజ్ సెక్షన్‌లో అధిక వర్షాలవల్ల బెల్గాంకు 15 మైళ్లదూరంలోగల సులేభావి సమీపంలో ఒక గూడ్సుబండి 8వాగెన్‌లుగార్డువ్యాన్‌తో సహా పడిపోయినవి. గార్డుకు స్వల్పంగా గాయాలు తగిలినవి

నైనిలో దొంగ పిస్తోళ్లతయారీ

పోలీసులచేనల్గురిఅరెస్టు

అలహాబాద్, జులై 3

అలహాబాద్‌కుసమీపంలోగల పారిశ్రామిక పట్టణం నైనిలో పిస్తోళ్ల ఉత్పత్తిచేసేదొంగకర్మాగారాన్ని నిన్న పోలీసులు పట్టుకున్నారు.

ఈఫ్యాక్టరీ పారిశ్రామిక ఎస్టేట్‌కు సమీపంలోకలదు.ఒకస్త్రీతోసహానల్గురు ఈసందర్భంలో పోలీసులచే అరెస్టు చేయబడినారు. క్రొత్తగా తయారు చేయబడిన రెండుపిస్తోళ్ళు నాల్గు తూటాలు పిస్తోళ్ళు తయారుచేయడానికి ఉపకరించే విడిభాగాలు యంత్ర పరికరాలుపట్టుకొనబడినవి.

హిల్‌ఫోర్టు భవనంలో అదనముగా 25గదులు

నిర్మాణానికై ప్రభుత్వంచేరు 6 లక్షల 10వేల ఖర్చు మంజూరీ

హైద్రాబాద్, జులై 3

హిల్‌ఫోర్టు భవనం మొదటి అంతస్తులో కొత్తగా 25 గదులు నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు 230000 ఖర్చు మంజూరు చేసింది 1960-61 సంవత్సరానికి కంటింజెన్సీ నిధి నుండి 75 వేలు మంజూరు చేయబడ్డాయి. హిల్‌ఫోర్టు భవనంలోనే ప్రస్తుతం రిట్జు హోటల్ ఉంటున్నది

నాగార్జున కళాశాల భవనాలు

నల్గొండలోని నాగార్జున కళాశాల భవనాల నిర్మాణానికై ప్రభుత్వము 4 లక్షలు మంజూరు చేసింది ఈ యేడాది 80 వేలు ఖర్చవుతుంది, పని చురుకుగా సాగుతున్నది.

శ్రీ దేవులపల్లి రామానుజరావు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనందుకు హర్షం వెల్లడిస్తూ అంటనగరాల్లోని సాహితీ బంధువులంతా నవ్య సాహితీ సమితి ఆధ్వర్యాన ఆదివారము సాయింత్రం న్యూ తాజ్‌మహాల్ హోటల్‌లో ఆయనను అభినందిస్తూ అల్పాహారవిందు చేశారు.

కటక్‌పద్ద పడవ ప్రమాదం

7 గురి మృతి

కటక్, జులై 3

త్రాళ్లతో కట్టబడిఉన్న 2 పడవలు యీ ఉదయం తుఫానుగాలికి చిక్కుకొని కట్టూరినదిలో మునిగిపోగా 7 గురు - ఆందరూ స్త్రీలే - చనిపోయారు. ఆ బోట్లలో 40 మంది ఉన్నారు

లఢక్ రక్షణచర్యలు

కాశ్మీరు ప్రధానితో శ్రీ నెహ్రూ చర్చలు

శ్రీనగర్, జులై 3

ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడికి రాగానే లఢక్ రక్షణకు తీసుకొనవలసిన చర్యలగూర్చి గంటన్నరకు పైగా కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్‌మహ్మదుతో చర్చించారు

శ్రీ నెహ్రూ బక్షీలు జమ్మూ కాశ్మీర్ సాధారణ రాజకీయ పరిస్థితినిగూడా చర్చించారు.

శ్రీనగర్‌కు నాల్గుమైళ్ళ దూరములోగల నాగిన్ సరస్సులో కొద్ది సేపు విహరించారు. ఈ సరస్సులోనే శ్రీమతి ఇందిరాగాంధి ఆమె కుమారులు ఒక బోట్ గృహంలో విశ్రాంతి దినాల గడుపుతున్నారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలముగా లేనందువల్ల నిన్న ఇక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూ నేడు లఢక్‌కు వెళ్ళలేక పోయారు.

శ్రీ నెహ్రూ లఢక్ వెళ్ళే ఉద్దేశ్యంముతోనే నేటి ఉదయం 6 గంటలకు శ్రీనగర్ నిమానాశ్రయానికి వచ్చారు. ఇక్కడ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కేంద్రాన్ని చూచారు. వైమానిక సిబ్బంది గదిలో కొంతసేపు గడిపారు. భారత విమాన దళాధిపతి ఎయిర్ మార్షల్ ముఖర్జీ నడిపిన ఐ.ఎ.ఎఫ్ ట్రాన్స్‌పోర్టు విమానంలో ఎక్కి కాశ్మీర్ లోయపై కాసేపు విహరించారు. నెహ్రూ వెంట ఈ విమానంలో భారత సైనిక ప్రధానాధికారి జనరల్ తిమ్మయ్య జమ్ము-కాశ్మీర్ దళ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ వర్మ ఉన్నారు.

నేపాల్‌పై చైనీస్ సైనికుల దాడి

చైనా ప్రధాని చౌఎన్‌లే ఒప్పుకోలు

హాంకాంగ్, జులై 3

చైనీస్ సైనికులు ఈమధ్య నేపాల్ టిబెట్ సరిహద్దులో ఒక నేపాలీయుని వధించడం పదిమందిని పట్టుకొని వెళ్ళడం నిజమేనని చైనా అధికారికంగా అంగీకరించినది నేపాల్ ప్రధానికి చౌఎన్‌లే వ్రాసిన లేఖలో చైనీస్ సైనికులు టిబెటియన్‌లని తలచి వారిపై దాడి జరిపారని అదికాక ఈ సంఘటన నేపాల్ భూభాగములో జరుగలేదని తెలిపారట. చనిపోయిన నేపాల్ అధికారి విషయమై నష్టపరిహారం చెల్లించడానికి తాము సుముఖమేనని పట్టుపడిన పదిమంది నేపాలీయుల వదలి వేయడానికి ఉత్తర్వులు చేయబడినవని ఈ లేఖలో సూచింపబడినదట.

6గురు నేపాల్ కమ్యూనిస్టులఅరెస్టు

ఖాట్మాండు, జులై 3

నేపాల్ ఎగువసభ సభ్యునితోసహా ఆరుగురు కమ్యూనిస్టులను నేపాల్ పోలీసులు అరెస్టుచేశారు. ముస్టాంగ్ ప్రాంతంలో చైనీస్ సైనికులు జరిపిన దాడిని పురస్కరించుకొని నేపాల్ ప్రభుత్వం కొన్నిభద్రతాచర్యలు తీసుకొన్నది.

సమ్మె నిర్ణయం విజ్ఞత ప్రదర్శించేది కాదు

అంతర్జాతీయ పరిస్థితివల్ల దేశానికి ప్రమాద వాతావరణం ఉందని సేఠ్ గోవిందదాస్

జబల్పూర్, జులై 3

అంతర్జాతీయ పరిస్థితి మూలముగా దేశంలో ఏర్పడిఉన్న జాతీయ ప్రమాద వాతావరణం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెకు పూనుకోదలచడం విజ్ఞతతో కూడిన చర్యకాదని నేడు అఖిలభారత కంటోన్మెంటు సంఘం అధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్ (ఎం. పి.) ఒక ప్రకటన చేశారు.

ఇటువంటి దురదృష్టకర ఉద్యమానికి కంటోన్మెంటు ప్రాంతాల్లోని ఉద్యోగులు పూనుకోరని ఆశిస్తూ ఆయన వారి పట్ల దేశ రక్షణకై గురుతర బాధ్యత ఉందన్నారు. రక్షణ సంస్థల్లోని వారు సమ్మె నోటీసులు ఇవ్వనందుకాయన హర్షం వెల్లడించారు.

సమ్మెసహాయతా సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 3: ఈ వేళ ఢిల్లీలో రైల్వే యూనియన్ ప్రతినిధుల సమావేశం ఒకటి జరిగి సమ్మె కాలంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సహాయం చేసేందుకు ఎ. ఐ. టి. యు. సి, హింద్ మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులనుండి 6 గురితో ఒక సహాయతా సంఘం ఏర్పాటు చేయబడిది. ఢిల్లీలో లక్ష బాడ్జీల అమ్మకంద్వారా సహాయతానిధి సేకరించాలని యీ సమావేశానికి వచ్చిన 500 మంది ప్రతినిధులు నిర్ణయించారు. కేంద్ర సిబ్బందికిగల ముఖ్యమైన రెండు డిమాండ్లు అన్ని కార్మిక సంఘాలకూ ఉన్నవేనని యీ సిబ్బంది సమ్మె విజయంపైనే కార్మికోద్యమ భవిష్యత్తుకూడా ఆధారపడి ఉంటుందని ఒక తీర్మానంకూడా చేయబడింది.

శ్రీ నాథ్‌పాయ్ ప్రకటన

సమ్మె బెదిరింపులకు లొంగవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కావించిన ప్రకటనను విమర్శిస్తూ యీవేళ కేంద్ర సిబ్బంది యూనియన్‌ల కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ (ఎం. పి) సోషలిజానికి కట్టుబడి ఉండే పార్టీగా కాంగ్రెసుకు ఆప్రకటన ప్రతిష్ఠాకరంకాదనీ గౌరవప్రదమైన పరిష్కారానికి అది దోహదం చేయదనీ అన్నారు. సమ్మెభావముతో ఏకీభవించనివారు విద్వేష వాతావరణం కల్పించి తద్వారా ఆందోళనను, అనుమానాలను ఉత్పన్నం చేయకుండాఉండకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ దేవెన్‌సేన్ విచారం

అఖిలభారత హింద్ మజ్దూర్ సభాధ్యక్షుడు శ్రీ దేవెన్‌సేన్ నేడు కలకత్తా నుండి ఒక ప్రకటన చేస్తూ కేంద్ర సిబ్బంది సమ్మె విరమణకు జరిగిన సంప్రదింపులు విఫలమైనందుకు విచారం వెల్లడించారు. ప్రభుత్వపు మొండిపట్టుదలే వైఫల్యానికి కారణమన్నారు.

బొంబాయిలో రైల్వే మజ్దూర్ సంఘర్ష సమితికూడా సమావేశమై చర్చల వైఫల్యానికి ప్రభుత్వమే కారణమంటూ ఒక తీర్మానంచేసింది.

తాష్కెంట్‌కు రాష్ట్రపతి డా॥ ప్రసాద్ చేరిక

ఉజ్బెక్ రిపబ్లిక్ అధికారుల స్వాగతం

మాస్కో, జులై 3

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యీవేళ తాష్కెంట్ చేరారు. రష్యా సుప్రీం సోవియటు అధ్యక్షమండలి ఉపాధ్యక్షుడు షరాఫ్‌గషిడోవ్, ఉజ్బెక్ రిపబ్లిక్ అధ్యక్షమండలి అధ్యక్షుడు యాద్గార్ నసిరిద్దినోవా, ఉజ్బెక్ ప్రధాని అరిఫ్ అలిమోవ్ తదితర అధికారులు స్వాగతమిచ్చారు.

నేడే రాష్ట్రపతి డా॥ప్రసాద్ స్టాలినాబాదు నుండి సమర్ఖండ్‌చేరి తిరిగి అక్కడ బయలుదేరి తాష్కెంట్‌కు వచ్చారు.

తజకిస్తాన్‌లో భారత రాష్ట్రపతి

ప్రస్తుతం ప్రతిపంటకు ప్రసిద్ధమైన తజకిస్తాన్ రిపబ్లిక్‌ను భారతాధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ సందర్శించారు. దీనిరాజధాని అగు స్టాలినాబాద్ మరియు గ్రామాలు భారతదేశపు వాతావరణాన్ని స్ఫురింపచేశాయి. ఇక్కడ మట్టిఇండ్లు ఐదు అంతస్తుల భవనాలు ఉన్నాయి. పామీర్ పర్వత శ్రేణులు తజకిస్తాన్‌ను భారతదేశాన్ని వేరుచేస్తున్నాయి. రష్యన్‌లిపిలోగల తజక్ భాషను (ఇది ఫార్సీని బోలి ఉంటుంది)ఇక్కడిప్రజలుమాట్లాడుతారు.

మూడంతస్తుల భవనం కూలి బాలికమృతి

బొంబాయి, జులై 3

నేటిఉదయం సెంట్రల్ బొంబాయిలో మూడు అంతస్తులభవనంలో కొంతభాగంకూలి పడటంవల్ల 14 సం॥ బాలిక చనిపోయినది. మరో 9మందికి గాయాలు తగిలాయి గాయపడినవారు ఆస్పత్రికి చేర్చబడినారు.

సంస్కృత పాఠ్య గ్రంథాల పోటీగడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 3

మిడిల్ లేదా లోయర్ సెకండరీ స్థాయివిద్యార్థులకు (10-18 వయస్సు) ముఖ్యంగా ఉపయుక్తం కాగల సంస్కృతపాఠ్య గ్రంథాల ముసాయిదా ప్రతుల్ని పోటీకి పంపే గడువు తేదీ జులై 31 నుండి ఆగస్టు 31 కి పొడిగించబడింది. ఈ బహుమతుల పథకం క్రింద రు. 2400, 21-0, 1800 ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులుగా ఇవ్వబడుతాయి.

రిట్జుహోటల్ సమీపంలో నిర్మించబడిన నూతనలెజిస్లేటర్ల హాస్టల్ లోని 70 నెంబరుగదిలో జులైరవతేదీ పగలు 8 గంటలకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గసమావేశం జరుగుతుంది.

... ...

వ్యవసాయ, కార్మికశాఖలమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, జులై 6వతేదీ మధ్యాహ్నం 2గం. లకు బయలుదేరి జనగామ వెళ్లి తిరిగి ఆదేరాత్రి 8 గం లకు హైదరాబాదు చేరుతారు.

అకాలీలతో ప్రభుత్వం చేసుకొనే ఒప్పందం

70 శాతం పంజాబ్ హిందువులకు ఆమోదకరం కాబోదని హిందూ సంసల తీర్మానం

అమృతసర్, జులై 3

పంజాబ్ విభజనకు సంబంధించిగాని, విద్యాబోధనలో అనుసరించబడే భాషను గురించి తలిదండ్రులకు నిర్ణయ స్వాతంత్ర్యం లేకుండా భాషా సమస్యపై ఏదైనా పరిష్కారము ఆలోచిస్తూగాని భారతప్రభుత్వము, అకాలీల మధ్య ఎట్టి ఒప్పందం కుదిరినా పంజాబులోని 70 శాతము హిందువులకు ఆమోదనీయం కాబోదని నేడొక తీర్మానంద్వారా పంజాబ్‌లోని వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు వందమంది సమావేశమై ప్రకటించారు.

ఈ సమావేశంలో జనసంఘం' ఆర్య సమాజంకూడా పాల్గొన్నాయి. పంజాబ్ జనసంఘాధ్యక్షుడు కెప్టెన్ కేశవచంద్ర అధ్యక్షత వహించారు. హిందూ సంఘటితశక్తి ఆవశ్యకతను, అకాలీ ఉద్యమ ప్రమాదాల్ని తెలియబరిచేందుకు సభలు, సమావేశాలూ జరపాలనికూడా తీర్మానించబడింది.

ఈ తీర్మానాలకు అనుకూలముగా శ్రీయుతులు వీరేంద్ర(ఎం.ఎల్..సి), బాలారాంజాన్ టాండన్(ఎం. ఎల్. సి.) మున్నగువారు ప్రసంగించారు.

వైజ్ఞానిక పరిశోధనలు:

రోదసీ వార్తాహరులు

గత నవంబరు మాసం 24వతేదీ అజర్‌బైజాన్‌లో ఒకఉల్క పడింది. యార్డ్మిలీ అనే గ్రామంద గ్గర పడటం వల్ల దానికి యార్డ్మిలీ ఉల్క అనే పేరు వచ్చింది. అజర్‌బైజాన్ విజ్ఞాన శాస్త్రపరిషత్తు విజ్ఞానశాస్త్రవేత్తలు యీఉల్కయొక్క బరువుచీలికలనుకను గొనగలిగారు. కొన్నిడజన్‌ల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో యివి వేరు వేరు చోట్లలభించాయి. వాటిమొత్తం బరువు 150 కిలోగ్రాములు. అన్నిటి కంటే పెద్దచీలిక బరువు 127 కిలోగ్రాములు. అన్నిటికంటే చిన్నదాని బరువు 360 గ్రాములు. ఒక విజ్ఞాన శాస్త్రవేత్తలజట్టు యీకొత్త ఉల్క యొక్క నిర్మాణాన్నిగురించీ,యితర విషయాలగురించీపరిశోధనలనుజరుపుతున్నది. ఆఉల్కలో ఇనుము (92.7 శాతం), నికిల్ (6 6శాతం), కోబాల్టు (0.41 శాతం), భాస్వరము (0.18 శాతం) ఉన్నాయి.

మన సౌరకూటమినిగురించి తెలుసుకోటానికి ఉల్కలు యెల్లప్పుడూ తోడ్పడుతూవచ్చాయి. అవి యిప్పటికిగూడా అనేకప్రశ్నలకు సమాధానాల నివ్వగలవు. భూమి, తదితర విశ్వగోళాలు ఒకేవిధంగా ఉత్పత్తిని పొందాయని ఉల్కలయొక్క రసాయనిక నిర్మాణాన్నిగురించి జరిపిన పరిశోధనలను బట్టి తెలియవస్తున్నది. మనకు యింతవరకు తెలియనిరసాయనిక ధాతువులేమీ ఉల్కలలో కనుగొనబడలేదు. పైగా మనకు తెలిసిన ధాతువులు దాదాపు అన్నీ వాటిలో ఉన్నట్టు పరిశోధనలవల్ల తెలుస్తున్నది కాని మనభూమిమీద లభించని ఖనిజాలు, లేదా రసాయనికమిశ్రాణాలు వాటిలోఉన్న మాటనిజం. భూమండలంలోని రాళ్ళు యేర్పడే పరిస్థితులూ ఉల్కలు యేర్పడే పరిస్థితులూ విభిన్నమైనవని యీవిషయాన్నిబట్టి తెలుస్తుంది.

ఉల్కల రేడియో ధార్మికగుణాల గురించీ, వాటిలోని వివిధ రసాయనిక ధాతువుల ఐసోటోపులగురించీ తెలుసుకోటానికి యిప్పుడు పరిశోధనలు జరుగుతున్నాయి. ఐసోటోపులనేవి ఒకేరసాయనిక ధాతువుయొక్కవిధవిధరకాలని మనకుతెలుసు వాటియొక్క అణుతూకంలోనే భేదంఉంటుంది.

యార్డ్మిలీ ఉల్క విజ్ఞాన శాస్త్రరంగంలోగొప్పప్రాముఖ్యమునుకలిగి ఉంటున్నది. ఎందువల్లనంటే ఇనుము ఉన్న ఉల్కలు పడటం చాలాఅరుదు. అంతేకాదు. అంతర్గ్రహ ప్రదేశములోంచి ఉల్కలు దూసుకొనివస్తున్నప్పుడు అవి వివిధ వైద్యుతీకృతకణాలు ఒకదానిని మరొకటిప్రేరంగా ఢీకొనే ప్రక్రియకు లోనుకావటం జరుగుతుందనీ, అతిశక్తిమంతమైన కాస్మిక్ రేడియేషన్ వాహినులకు కూడా అవి గురికావటం జరుగుతుందనీ యిప్పుడు తెలియవస్తున్నది. అనగా అణురియాక్టర్, లేదా పక్కిలి రేటర్లలో జరిగే అణుప్రక్రియలు అందులో సంభవిస్తాయన్నమాట. తత్ఫలితంగా అనేక రసాయనిక ధాతువుల కొత్త "కాస్మోజనిక్" ఐసోటోపులు యేర్పడుతాయి. ఈవిషయంలో ఇనుప ఉల్కలు మరీ అనుకూలంగా ఉంటాయి. ఎందువల్లనంటే కోబాల్టు, మాంగనీసు, వనాడియం, కాల్సియం, ఆర్గన్, స్కాండియం, తదితర ధాతువుల ఐసోటోపులు వీటిలో యేర్పడుతాయి.

ఉల్కలలో "కాస్మోజనిక్" ఐసోటోపులు చాలాతక్కువగా ఉంటాయన్నమాట వాస్తవమే. వాటిని కనుగొనటానికి అతిశీఘ్ర గ్రాహ్యశక్తిగల యంత్రసాధనాలను ఉపయోగించి క్లిష్టమైన పరిశోధనలను జరుపవలసి ఉంటుంది. కొన్ని కాస్మోజనిక్ ఐసోటోపులు చాలాకొద్దికాలపుజీవితాన్నే కలిగిఉంటాయి కాబట్టి యీపరిశోధనలను జరపటం చాలాకష్టం. భూమిమీదపడిన కొద్దికాలానికే కొన్ని ఐసోటోపులు క్షీణించిపోవటం ప్రారంభిస్తాయి. మనాడియం-48 అనే ఐసోటోపు 16రోజుల అర్ధ-జీవితాన్నేకలిగి ఉంటుంది. కాబట్టి కొత్తగా పడినటువంటి ఉల్కలలోని కాస్మోజనిక్ ఐసోటోపులనుగురించిసాధ్యమైనంత త్వరితకాలంలో పరిశోధనలను జరపటం అవసరం. ఆవిధంగా మనం ఉల్కలయొక్క వయస్సును నిర్ణయించుకోవచ్చు. అంతర్గ్రహప్రదేశంలోనూ, కాస్మిక్ రేడియేషన్‌లోనూ అవి యెంతకాలాన్ని గడిపాయో తెలుసుకోవచ్చును. కాస్మిక్ రేడియేషన్ యొక్క స్వభావాన్నిగురించి తెలుసుకోటానికి యీసమాచారం అత్యంతంగా తోడ్పడుతుంది.

భూగర్భ ఉష్ణజల సాగరం

సోవియట్ భూగర్భశాస్త్రజ్ఞులు పశ్చిమసైబీరియాలో విస్తారమైన భూగర్భజలాలను కనుగొనప్పుడు వాటిలోని ఒకఅసాధారణ అంశాన్ని చూచి ఆశ్చర్యపోయారు. ఆవిశేషం ఏమిటంటే చాలామేరకు విస్తరించిఉన్న ఆభూగర్భజలాలు మరుగుతూ బహువేడిగాఉన్నాయి. దాదాపు 30 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో యీజలాలున్నాయి ఈజలాల నుండి లభించే ఉష్ణశక్తి పశ్చిమసైబీరియాలోని ఇతర ఉష్ణ మూలాధారం నుండి లభించేదానికంటే అనేకవందల రెట్లు అధికం.

ఎంతతక్కువగా అంచనా వేసుకొన్నా యిక్కడ వేలకొలది ఘనపు కిలోమీటర్ల జలాలు ఉన్నట్లు తేలుతున్నది. ఈజలాలవత్తిడి యెంతగా ఉన్నదంటే, డ్రిల్లుచేయబడినచోట్ల నీరు భూతలంనుండిచాలా యెత్తువరకు చిమ్ముతున్నది. దాదాపు 1,000-3,000 మీటర్లలోతున యీజలాలు ఉన్నాయి. వాటి తాపమానం 40 మొదలు 120 సెంటిగ్రేడ్‌డిగ్రీలవరకు ఉంటుంది.

పశ్చిమసైబీరియాలో కనుగొనబడిన యీఉష్ణజలాలయొక్క ప్రాముఖ్యం యేమిటి? ఈమధ్య విజ్ఞానశాస్త్రరంగం భూమండలం యొక్క సహజోష్ణాన్ని వినియోగించుకొనేవిషయాన్ని గురించి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నది. ఇటువంటి ఉష్ణశక్తి భూగర్భ ఉష్ణజ్వాలల్లోంచి లభిస్తుంది. ఈఉష్ణాన్ని, అపారమైనశక్తికి మూలాధారమైన యీఉష్ణాన్ని, కోట్లకొలది టన్నుల బొగ్గు నూనెల స్థానంలో ఉపయోగించుకోవచ్చును. భూఉష్ణ విద్యుత్ కేంద్రాల నిర్మాణం చాలాసులభంగా జరుగుతుంది. వాటికి ఇంధనంగానీ, బాయిలర్లుగానీ అవసరంఉండవు. స్వయం చలనకంట్రోలు పద్ధతిని దీనిని నెలకొల్పటంకూడా సాధ్యమవుతుంది ఈవిద్యుత్ కేంద్రాలమూలముగానగర ప్రజల ఆరోగ్యం చెడటమంటూ ఉండదు. వీటినిర్మాణంవల్ల ఆదాఅయ్యే బొగ్గు, నూనెలనుఇతరముఖ్యరంగాలలో, ప్రధానముగా రసాయనిక పరిశ్రమల్లో ఉపయోగించుకోవచ్చును.

భూగర్భ ఉష్ణజలాలు విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అత్యంతంగా తోడ్పడుతాయి. ఇటువంటి ఉష్ణజలాలనుండి లభించే ఉష్ణశక్తితో ఇటలీలో అనేక సంవత్సరాలుగా విద్యుత్ కేంద్రాలు నడుస్తున్నాయి. ఐస్‌లెండ్ రాజధాని రయ్‌క్‌జవిక్‌కు అవసరమైనఉష్ణశక్తంతా భూగర్భజలాలనుండే లభిస్తుంది. న్యూజిలెండ్‌లోకూడా ఇటువంటి విద్యుత్ కేంద్రాలు నిర్మింపబడుతున్నాయి.

సహజోష్ణాన్ని ఉపయోగించుకొనేందుకు సోవియట్ దేశంలోకూడా యిటువంటికృషి జరుగుతున్నది. సోవియట్ దేశంలోని మొట్టమొదటి భూఉష్ణ విద్యుత్ కేంద్రం (12,000 కిలోవాట్లు) కమచత్కా మండలంలో నిర్మింపబడుతున్నది. అగ్నిపర్వతాల నుంది లభించే ఉష్ణశక్తితో యిది నడుస్తుంది. మఖాచాకలాలో లభించే ఉష్ణజలాలు చలికాలంలో ఇండ్లను వెచ్చగాఉంచటానికీ, పొగ స్నానశాలలకూ, చాకిరేవులకూ వేడినీటిని సరఫరాచేయటానికీ ఉపయోగింపబడుతున్నాయి. ఇక్కడిప్రజలు తమకు అవసరమైన వేడినీటిని వీధులలోఉండే చెలమలనుండి తీసుకొంటారు. ఈఉష్ణజలాలతో వ్యాధులను కుదిర్చే కేంద్రాలుకూడా సైబీరియాలో స్థాపింపబడ్డాయి. సోవియట్ దేశం వివిధప్రాంతాలలోని- కాకసస్, క్రిమియా, మధ్యఆసియా, కజకస్తాన్‌లలోని-ఉష్ణజలాలుకూడా యిదేవిధంగా ఉపయోగించుకొనబడుతున్నాయి.

కాని సైబీరియాలోనిఉష్ణజలాలను వినియోగించుకోటానికి యెన్నిఅవకాశాలైనా ఉన్నాయి. సైబీరియా అంతటా యెన్నెన్నో ఆరోగ్యకేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి.

ఆరోగ్యావసరాలకోసమేగాకసైబీరియాలోని నగరాలు, పట్టణాలకు కావలసిన ఉష్ణశక్తికోసంకూడా యీ ఉష్ణజలాలు వినియోగించుకొనబడుతున్నాయి.

ఈ ఉష్ణజలాలను వినియోగించుకొని లక్షలటన్నులబొగ్గును, నూనెను ఆదాచేసుకోవచ్చును.

ఎడారులలో వైజ్ఞానిక పరిశోధనాకేంద్రాలు

కుల్టుక్‌తాన్ పర్వతప్రాంతాల్లో పాక్షిచిన బుఖారాకు 150 కిలోమీటర్ల దూరం ఈశాన్యంలో ఒకగొట్టపుబావి యొక్క డెరిక్, దానిచుట్టూ కొన్ని ఇండ్లు కనబడుతుంటాయి. ఇదొక ప్రయోగికకేంద్రం. ఉజ్బెక్ విజ్ఞానశాస్త్రపరిషత్తు వృక్షవిద్యాసంస్థచేత కజిక్‌కుజ్ యెడారిమధ్యనిర్మింపబడిన వైజ్ఞానికకేంద్రమిది. దీనిని నిర్మించిన వారు యెడారిలో వివిధరకాల చెట్టు చేమలను మొలిపించటానికిప్రయత్నాలను జరుపుతున్నారు.

ఈబావి, దానిచుట్టూఉన్న ఇండ్లు యీమధ్యనే వెలసినప్పటికీ, ఎడారిని సస్యశ్యామలం చేయాలన్న అష్టరిఖాన్ ప్రజల కలకాలపు కలను నిజం చేయటానికి ప్రయత్నాలు చాలా కాలంక్రితమే ప్రారంభమయ్యాయి.

సుఖీభవ ప్రొడక్షన్సువారి "భక్తశబరి"లో కరుణామూర్తి (శోభన్ బాబు) ముందు మోకరిల్లి శబరి (కుండరీబాయి) తన హృదయావేదనను నివేదించుకొంటోంది.

పశుప్రజననం గావించే క్జిల్-చా పరిశుద్ధక్షేత్రం యిక్కడేఉన్నది. ఈక్షేత్రానికి, ఉజ్బెక్ విజ్ఞానశాస్త్రపరిషత్తువృక్షవిద్యాసంస్థఉద్యోగులకూ చాలాకాలంబట్టి స్నేహసంబంధాలు యేర్పడ్డాయి. వృక్షవిద్యాసంస్థకు చెందినవిజ్ఞానశాస్త్రవేత్తలు కొలియా, చల్లిగో మొదలైనవాటిని ఆయెడారి ప్రాంతంలో నాటారు. ఆపంటలు అక్కడ సమృద్ధికరంగా పండగలవని తేలింది.

చెట్లుగాని, గడ్డిగాని యీయెడారిలో యెన్నడూ మొలవలేదు అందువల్ల యిప్పుడు జరుగుతున్న ప్రయోగాలు ఫలిస్తాయా అని కొందరు అనుమానపడ్డారు. కాని వసంతకాలంవచ్చేసరికి నాటినవిత్తనాలుమొలకలెత్తాయి పెరగటంకూడా బాగానే పెరిగాయి. మూడవసంవత్సరానికల్లా సమృద్ధికరంగా పంటపండింది. ఒక్కొక్క హెక్టార్‌కు(ఒక హెక్టార్ 2.5 ఎకరాలకు సరిసమానం) 12 సెంట్నర్లచొప్పున పశుగ్రాసం లభించింది.

ఈవిధంగా వారు ప్రయోగాలను జరుపుతూ మంచిఫలితాలను సాధించటం మొదలుపెట్టారు. ప్రభుత్వక్షేత్రానికీ, యీవిజ్ఞానశాస్త్రవేత్తలకూమధ్య ఒకఒడంబడిక జరిగింది. ఈఒడంబడిక ప్రకారం భూమినిదున్ని పదునుచేయటం, విత్తనాలను సరఫరాచేయటం, వాటిని నాటటం, పంటనుకోయటం మొదలైనపనులనన్నింటినీచేయటానికి ప్రభుత్వక్షేత్రం ఒప్పుకొన్నది. అవసరమైన సాంకేతిక సహాయాన్నంతటినీ చేకూర్చటానికి వృక్షవిద్యా సంస్థ అంగీకరించింది. ఈసంవత్సరం వందలకొలదియెకరాలలో పశుగ్రాసపుపంట వేయబడింది. ఈవృక్షవిద్యాసంస్థ సమర్కండ్ మండలంలోని మరొక వ్యవసాయ క్షేత్రంతో-కమ్యూనిజం పంటాయ క్షేత్రంతో-కూడా యిలాంటి ఒడంబడికనే చేసుకొన్నది ఈక్షేత్రంకూడా అనేకవందల యెకరాలలో పశుగ్రాసాన్ని పండిస్తున్నది

పైనచెప్పిన సమర్ఖండ్‌లోని రెండు ప్రభుత్వక్షేత్రాలు, బుఖారామండలంలోని జంఘెల్దీ ప్రభుత్వక్షేత్రము క్జిల్‌కమ్ వైజ్ఞానికకేంద్రానికి ప్రయోగశాలలుగా ఉపయోగపడుతున్నాయి. ఈవిధంగా విజ్ఞానశాస్త్రవేత్తలు ప్రయోగాలను జరిపి ప్రత్యక్షఫలితాలను సాధించగలుగుతున్నారు. ఉజ్బెక్ వృక్షవిద్యాసంస్థకు చెందిన కొందరు ఉజ్బెక్ రాజధానిని విడిచి పరిశోధనలనుజరిపేందుకు యెడారిలో మఖాంపెట్టారు. వారు అలెగ్జాండర్ తెమ్నికోవ్, సమదుల్లా ముస్తఫయేవ్, మార్గరెట్ దిదెన్కో, గైబుల్లామెగ్మతోవ్ మొదలైనవారు.

క్యజుల్‌కుమ్ యెడారిలోని వైజ్ఞానిక పరిశోధనాసంస్థ అనేకసమస్యలను యెదుర్కొనవలసివస్తున్నది. వాటిని పరిష్కరించేందుకు అక్కడి విజ్ఞానశాస్త్రవేత్తలు తీవ్రంగా కృషిచేస్తున్నారు.

క్యజుల్‌కుమ్ యెడారిలో శీతాకాలం చాలాతక్కువరోజులేఉంటుంది ఇప్పుడు యీయెడారిలో 165 రకాల మొక్కలు పెంచబడుతున్నాయి.

గుండెజబ్బులు కనిపెట్టటంలో అణుశక్తి వినియోగం

మియామీబీచ్, జులై 3

సుఖముగా,హాయిగా, కులాసాగా తిరిగే వ్యక్తికి గుండె జబ్బు చేస్తుందా అనే విషయము డాక్టర్లకు గడ్డు సమస్యగా పరిణమించింది.

దీనిని పరిష్కరించగలిగితే, హఠాన్మరణాలను చాలవరకు అరికట్టవీలవుతుంది.

ఇద్దరు అమెరికన్ పరిశోధకులు అణుశక్తి సహాయముతో పరిశీలనలు గావించి, ఎవరికైనా గుండె జబ్బు వస్తుందో రాదో సూచించేటందుకు సులువైన, వేగమైన, తేలిక పద్ధతినీ కనిపెట్టామని అన్నారు.

అపాయకరముగాని తక్కువ మోతాదులో రేడియో ధార్మికశక్తి గల పదార్థాన్ని మానవునిలో ప్రవేశపెట్టి ఆ పదార్థము హృదయముగుండా ఎలాప్రవహిస్తుందో రేడియో కౌంటర్ సహాయముతో తెలుసుకుంటారు ఆప్రవాహ వేగాన్నిబట్టి గుండె ఎలా పనిచేస్తున్నదో కనిపెట్టవచ్చు.

ఇక్కడ జరిగిన అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వార్షిక సమావేశములో ఈ విధానాన్ని ప్రదర్శించారు. ఓక్లహామా సిటీ (ఓక్లహామా) వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ ఆసుపత్రి శాఖాధికారి డాక్టరు ఫిలిప్ సి. జాన్సన్, డాక్టరు గన్నర్ నెవెలియస్ ఈ పరిశోధనలు గావించారు.

గుండె జబ్బులకు పనికివచ్చే వివిధ ఔషధాల గుణాలను కనిపెట్టేటందుకు జరిగిన పరిశోధనల్లో ఈవిధానం బయట పడిందని జాన్సన్, నెవెలియస్ వ్యక్తము చేశారు.

రోగిస్టిమారి గుండెల్లో రక్తప్రవాహాన్ని పెంచించేటందుకు నెట్రోగ్లిసరిన్, పెరిత్రేలను వినియోగిస్తారు.

ఈ ప్రవాహాన్ని ఇంతకు ముందెన్నడూ కొలిచియుండలేదు. ఆ ఔషధాలను రేడియో ధార్మిక రసాయనిక పదార్థాలతో కలిపి హాడిన పిమ్మట ఆ ప్రవాహము ఎంత వేగముగా ఉన్నది సరిగ్గా కనిపెట్ట వీలయింది.

సాధారణముగా ఇలాంటి వ్యాధులల్లో "ఫ్లూమీటర్" విధానాన్ని వినియోగిస్తుంటారు. కాని అది అపాయకరము, కష్టతరము అయినది. ఆ విధానములో, ఒక ధమనిగుండా ఒక గొట్టాన్ని సరాసరి హృదయములోనికి పంపుతారు, బలహీనమైన గుండెగల రోగులకు సాధారణముగా ఈ గొట్టము విధానాన్ని వినియోగించరు.

హృదయ కోశాలు, కందరాల ధమనులగుండా ప్రవహించే రేడియో ధార్మిక ప్రవాహాన్ని స్కింటిలేషన్ కౌంటర్‌తో జాన్సన్ నెవెలియస్ కనిపెట్ట సాగారు. శరీరములోనుంచి పైకి దూసుకువచ్చే రేడియో ధార్మిక శక్తి కౌంటరులోనికి చొరబడి, దానిలోని రేణువులకు తాకి, చిన్న చిన్ని మెరుపులను సృష్టిస్తుంది. వీటిని ఆ శాస్త్రవేత్తలు పరిశీలించి అంచనాలు వేస్తారు.

హృదయములోని రక్తప్రవాహాన్ని రేడియో ధార్మిక శక్తి సహాయంతో కనిపెట్టటానికి ఇంతవరకు ముందు కూడా ప్రయత్నాలు జరిగినవి అయితే అప్పుడు ఎడమ ప్రక్కకోశాలు, హృదయ కండర ధమనుల ప్రవాహ వేగాలను వేర్వేరుగా లెక్కకట్ట లేక పోయినారు.

ఎడమ కోశము, ధమనులు కొలతలు ప్రత్యేకముగా లెక్క కట్టటానికి, రోగి చాతీపై కౌంటరును ఎక్కడ ఉంచాలో తగిన స్థలాన్ని జాన్సన్, నెవెలియస్‌లు సరిగ్గా కనిపెట్టారు.

ఆ సాంకేతిక విధానముతో 111 మందిని పరీక్షించి, వారిలో ఎనమండుగురు గుండె జబ్బుతో ఉన్నట్లు కనిపెట్టారు. వీరిలో నలుగురికి తమ గుండెలు అంత అపాయకర స్థితిలో ఉన్నవని అంతకుముందు ఏ మాత్రము తెలియదు.

బలముగా, ఆరోగ్యముగా ఉన్న హృదయములోనికి ప్రవేశించిన రక్తములో 5 శాతము మాత్రమే దాని ధమనుల్లోనికి ప్రవహిస్తుందనీ, జబ్బు గుండెల్లో దీనిలో సగభాగంమాత్రమే ధమనుల్లోకి ప్రవేశిస్తుందనీ ఆ పరిశోధకులు కనిపెట్టారు.

తమ సాంకేతిక పరిశోధనను ఆ సమావేశములో వర్ణిస్తూ ఒక్కముక్కలో జాన్సన్, నెవెలియస్ ఇలా అన్నారు: "ఈ విధానము సులువైనది, త్వరితముగా ఎన్ని మార్లయినా ప్రయోగింపతగినది. ఎక్స్-రే పరీక్షకంటే తేలికయినది."

"వ్యాధులను కనిపెట్టేటందుకూ, చికిత్స చేసేటందుకు ఈ విధానము నొక్క నూతన మార్గాలను సూచిస్తున్నది.

ప్రాంతీయ వాతావరణ శాస్త్ర కేంద్రం

ఒకటిన్నర శతాబ్దాల ప్రశంసనీయకృషి

మద్రాసులో మొన్న జూన్ 18వ తేదీన కేంద్రరవాణా, కమ్యూనికేషన్‌ల మంత్రి డా॥ సుబ్బరాయన్ పాల్గొంటోత్సవం జరిపిన ప్రాంతీయ వాతావరణ శాస్త్ర కేంద్ర నూతన భవనం, దేశంలోకెల్లా అతిప్రాచీనమైన మద్రాసు అబ్జర్వేటరీ 150 ఏళ్ల క్రిందట ఏస్థలంలో ఉందేదో అక్కడే నెలకొల్పబడింది. రూ. 2,81,000 ఖర్చుతో ఈనూతనభవనాన్ని నిర్మించారు; నిర్మాణం ఈపదు మేలోనే పూర్తియయింది.

ఈభవనంలో దక్షిణమండలంలోని సిబ్బందికి సంబంధించినవ్యవహారాలను చూసే ఒకపరిపాలనాశాఖ, ఆయా అబ్జర్వేటరీలలో వాతావరణశాస్త్ర పరికరాలను అమర్చి తణిఖీచేసే ఒక ఇన్‌స్పెక్షన్ శాఖ, అబ్జర్వేటరీద్వారా సేకరించిన వివిధవివరాలనుసమీకరించి పరిశీలించుటకై ఒకశీతోష్ణస్థితిగతుల పరిశీలనాశాఖఉన్నాయి. ఇక్కడ లైబ్రరీ మొదలైనసౌకర్యాలుకూడా ఉన్నాయి.

ప్రధానభవనం నిడివి 97 1/2 అడుగులు; వెడల్పు 49 అడుగులు; ఎత్తు 35అడుగులు ఇది రెండంతస్తులభవనం. పై అంతస్తు విస్తీర్ణమూ, క్రిందిఅంతస్తు విస్తీర్ణమూకూడా 7,469 చదరపు అడుగులుఉంటుంది. క్రిందిఅంతస్తులో ముందర ఒకహాలు, తొమ్మిదిగదులు నడవాఉన్నాయి; పైఅంతస్తులో 8 గదులు, ఒకవిశ్రాంతి మందిరమూ, నడవా ఉన్నాయి. భవనం వెలుపలి భాగాన్ని రకరకాలరంగులువేసి రమణీయంగా అలంకరించారు.

అబ్జర్వేటరీల పరంపర

దక్షిణమండలంలో 74 అబ్జర్వేటరీలు ఉన్నాయి. ఇవి రోజూ కొన్ని నిర్ణీతసమయాలలో ప్రేషణం, ఉష్ణం, తేమ, గాలి, మబ్బులు, వాన, మొదలైనవాటికి సంబంధించి పరిశీలనలు జరుపుతూఉంటాయి. ఊర్ధ్వ వాతావరణంలో గాలులవేగాన్నీ దిక్కును మాపకంచేసే 12 ప్రయోగాత్మక బెలూన్ అబ్జర్వేటరీలుకూడా ఉన్నాయి. దాదాపు10మైళ్ళు లేదా అంతకు పైదాకావెళ్ళి అక్కడనుంచి ప్రేషణము, తాపము, తేమకీసంబంధించిన వివరాలను రేడియోసిగ్నల్ లద్వారా సూచించే పరికరాలు బెలూన్‌లలో అమర్చి వాటిని ఆకాశంలోకి పంపే 8రేడియోసౌండ్ స్టేషన్‌లు ఉన్నాయి. రెండు రేడియో వాయుమాపక కేంద్రాలున్నూ ఈమండలంలో నెలకొల్పబడ్డాయి. 12 విమానాశ్రయాలలో అహోరాత్రాలు గంటగంటకూ వాతావరణపరిశీలనలు జరుపుతూ ఉంటారు. అనేక అబ్జర్వేటరీలతో వాతావరణ వివరాలను పరిశీలించి వాటిని తమంతటతాము నమోదుచేసే పరికరాలుఉన్నాయి. ప్రాంతీయకేంద్రం అధికారులు స్థానికఅబ్జర్వేటరీలు ఎలా పనిచేస్తున్నదీ తనిఖీచేస్తూఉంటారు. స్థానికపరికరాలు ప్రామాణికపరికరాలతో దీటుగా నిర్దుష్టంగాపనిచేస్తున్నదీ లేనిదీ పరిశీలిస్తారు. మద్రాసు విమానాశ్రయంలోని ప్రధాన వాతావరణ శాస్త్ర కార్యాలయంరోజూ4రాష్ట్రాలకు సంబంధించి వాతావరణ నివేదికలను సూచనలను జారీచేస్తూఉంటుంది. రైతులకోసం కార్యాలయం జారీచేసే ప్రత్యేక బులెటెన్‌లను ప్రాంతీయ భాషలలో ఆకాశవాణి కేంద్రాలు గ్రామస్థులకార్యక్రమంలో ప్రసారం చేస్తూ ఉంటాయి. దక్షిణ మండలంలోని విమానాశ్రయాలనుండి బయలుదేరే విమానాలకు నిరపాయంగా గమ్యస్థానాన్ని సకాలంలో చేరుకోగలందులకై, వాతావరణనివేదికలు, సూచనలు అందజేస్తూ ఉంటారు. మద్రాసువిమానాశ్రయంలోని వాతావరణ శాస్త్రకార్యాలయం రాత్రీ, పగలూ నిరంతరాయంగావాతావరణ సూచనలు అందజేస్తూ ఉంటుంది. బెంగుళూరు, హైదరాబాదు విమానాశ్రయాలలోని వాతావరణ శాస్త్ర కార్యాలయాలు రోజులో కొంతసేపు మాత్రమే వాతావరణ సూచనలను అందజేస్తాయి. విశాఖపట్నం, తిరుచిరపల్లి, కోయంబత్తూరు, మదురై, తిరివేంద్రం, కొచిన్‌వంటి ఇతరవిమానాశ్రయాలవద్ద ఉండే చిన్నచిన్న వాతావరణ శాస్త్ర కార్యాలయాలు స్థానికంగా అవసరమైన వాతావరణ వివరాలను సేకరించి అందజేస్తూ ఉంటాయి. తుఫానులను సుదూరంలో ఉండగానే కనిపెట్టగల్గిన ఒకరాడారు, మద్రాసు విమానాశ్రయంలోఉంది. ఇది 24గంటలూపనిచేస్తూ సకాలంలో అవసరమైన హెచ్చరికలుచేస్తుంది.

బంగాళాఖాతంనుంచి తూర్పుకోస్తా మీదికి తుఫానులువీచేముందు హెచ్చరికలుచేయడం, మద్రాసువాతావరణ శాస్త్రకార్యాలయం నిర్వహిస్తున్న ప్రధానకార్యకలాపాలలో ఒకటి. హెచ్చరికలు రేవుఅధికారులకు, జిల్లా కలెక్టర్లకు, ఇతరజిల్లా అధికారులకు కూడా అందజేయబడుతాయి. మద్రాసు, కేరళ కోస్తాలనుండి చేపలు పట్టడానికి బయలుదేరే జెస్తవాళ్ళకు వాతావరణసూచనలు అందజేసే ఒక ప్రత్యేక పథకం 1954నుంచిఅమలులో ఉంది.

ప్రాంతీయవాతావరణ శాస్త్రకేంద్రంలోని పరిశోధక సిబ్బంది దైనందినముగా వాతావరణపరిశీలనలు సూచనలు చేయడమేకాక,పరిశోధనా కార్యకలాపాలుకూడా సాగిస్తూ ఉంటారు. ఉష్ణమండలంలోని వాతావరణపరిస్థితులు,ఊర్ధ్వతలంలో తూర్పు దిశగా తీవ్రవేగంతో ప్రసరించేవాయు ప్రవాహాలు, వాయుగుండాలు తుఫానుల స్వరూపస్వభావాలు, దక్షిణ భారతదేశంలో వర్షపాతంవివరాలు, భూమధ్యరేఖ కావలనుండి ఈవలకు, ఇవతలనుండి అవతలకు వీచేగాలులు, ఇత్యాది అనేకవిషయాలను అవగాహనచేసుకోడానికిఈపరిశోధకసిబ్బంది కృషి ఎంతగానో తోడ్పడింది.

పూర్వ చరిత్ర

18వశతాబ్ది చివరినుంచే మద్రాసులో ఖగోళపరిశీలనలు జరుగుతూ ఉన్నాయి. ఈస్టు ఇండియా కంపెనీవారు ప్రస్తుతంప్రాంతీయవాతావరణ శాస్త్రకేంద్రం ఉన్నచోటనే 1792లో ఒక అబ్జర్వేటరీని నెలకొల్పారు. ఖగోళం, భూగోళం, నౌకాయానానికి సంబంధించిన విజ్ఞానాన్ని పెంపొందించడంకోసం దీనిని వారు స్థాపించారు. ఇక్కడ మొదటి వాతావరణ శాస్త్ర పరికరాన్ని అమర్చిన నల్లరాతిస్తంభం నేటికీ సురక్షితంగా నిల్చిఉంది. ఈ స్తంభాన్ని నిర్మించిన జాస్తు శాస్త్రజ్ఞుడు మైకేల్ టాపింగ్ ఆర్చ్ పేరు, దానిని స్థాపించిన సంవత్సరం పేరు (1792) కూడా దానిమీద చెక్కి ఉన్నాయి. ఒకశతాబ్దిపాటు పనిచేసిన తర్వాత ఖగోళవేధశాలను మద్రాసునుంచి 1898లో కొడైకెనాల్‌కు మార్చారు. 1899 ఏప్రిలు 1న భారతీయ అబ్జర్వేటరీల పునర్వ్యవస్థీకరణ పథకాన్నిఅమలుజరిపారు. నాటినుంచి మద్రాసు అబ్జర్వేటరీ మద్రాసుప్రభుత్వం చేతుల్లోంచి, భారతప్రభుత్వం చేతుల్లోకి బదిలీఅయింది. మద్రాసు ప్రభుత్వం ఖగోళశాస్త్రజ్ఞుడు కొడైకెనాల్, మద్రాసు అబ్జర్వేటరీలకు డైరెక్టరు అయినాడు.

మద్రాసులో1796లో వాతావరణ శాస్త్రపరిశీలనలు ప్రారంభం అయినాయి. 1898లో మద్రాసు దైనిక వాతావరణనివేదికను ప్రారంభించారు అబ్జర్వేటరీ భారతీయ టెలిగ్రాఫిక్ వ్యవస్థతో కలిసినమయసూచనఅందచేయడంకూడా ప్రారంభించింది. 1906లో ఖగోళవేధశాలను కొడైకెనాల్‌కు మార్చివేసిన తర్వాత, మద్రాసు అబ్జర్వేటరీకి ప్రెసిడెన్సీ కాలేజీ ఫిజిక్స్ ప్రొఫెసర్సు పార్టు టైము వాతావరణ శాస్త్రజ్ఞుడుగా నియమించి, ఆయనకు పర్యవేక్షణాధికారం అప్పగించారు.

1926లో ఒత పూర్తికాలపు ఉద్యోగిని అసిస్టెంటు వాతావరణ శాస్త్రజ్ఞుడుగా నియమించి, అబ్జర్వేటరీపై పర్యవేక్షణాధికారాన్ని ఆయనకు అప్పగించారు. 1931లో నిబ్బంది తగ్గింపు జరిగినమీదట, ఈఅబ్జర్వేటరీ హోదాను ప్రయోగాత్మక బెలూన్ అబ్జర్వేటరీ స్థాయికి తగ్గించివేశారు. వాతావరణ పరిశీలనలు ఇక్కడ పరిమితంగా మాత్రమే సాగాలనికూడా నిర్ణయించారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలోవిమానయానానికి తోడ్పడేందుకు 1942లో దక్షిణభారతదేశంలో ఒకవాతావరణ శాస్త్ర సూచన కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యాలయాన్ని మొదటఅవడిలో ప్రారంభించారు. దరిమిలాను దానిని మీనంబాకం విమానాశ్రయానికి మార్చారు. 1945లో వాతావరణ శాస్త్రశాఖను పునర్వ్యవస్థీకరించిన మీదట నాటి మద్రాసు, మైసూరు, తిరువాన్కూర్, కొచిన్ రాష్ట్రాల నిమిత్తం దక్షిణవాతావరణ శాస్త్ర మండలాన్ని ఏర్పాటుచేసి, దానికొక ప్రాంతీయ డైరెక్టరు అధీనంలో ఉంచారు.

ఈప్రాంతీయ వాతావరణ శాస్త్ర కేంద్రం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలతోకూడిన దక్షిణప్రాంతానికి అవసరమైన వాతావరణ శాస్త్ర వివరాలను అందజేస్తోంది. ఈప్రాంతం ప్రధాన కార్యాలయం, మొదట మద్రాసులో ఒక అద్దెభవనంలో ఉండేది; దరిమిలాను 1948లో నుంగంబాకంలోని పాత మద్రాసు అబ్జర్వేటరీ స్థలానికి మార్చారు. కానిఇక్కడ ఈకార్యాలయానికి తగినంత వసతి లేనందున, 1958-59లో కేంద్రానికి అనువైన నూతన భవనాన్ని నిర్మించేందుకు అనుమతి మంజూరుచేశారు. కేంద్ర పబ్లిక్ వర్కు డిపార్టుమెంట్ వారు ఈభవననిర్మాణకార్యక్రమాన్ని 1958 నవంబరులో ప్రారంభించి, ఇటీవలనే పూర్తిచేశారు.

బల్గేరియన్ కథానిక:

పత్రికా విలేఖరి

(హ్రిస్టోస్మిర్నెన్‌స్కీ)

"ఇదిగో చూడు, నాకు తావలసిందే మిటో చెప్తాను వి

గ్రంథాలయాలకు గ్రాంట్లు

ఖమ్మంజిల్లా గ్రంథాలయ కార్యకర్తలకు విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, జులై 2

ఖమ్మంజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ కొమర్రాజు సత్యనారాయణరావు ఇట్లు ప్రకటిస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా సంస్థలచే నిర్వహింపబడు గ్రంథాలయములకు గ్రాంటు మంజూరుచేయుటకు గ్రాంటు పొందదలచిన గ్రంథాలయములను ప్రభుత్వం రికగ్నయిజు చేయవలసి యుంటుంది. గ్రాంటులను పొందుటకు పెట్టుకొను దరఖాస్తులతో పాటు, జిల్లా విద్యాశాఖాధికారి గారి అభిప్రాయం, వారితనికి వివరాలు కూడా తెలుపవలసి యుంటుంది. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాలశాఖ డైరెక్టర్ గారు, జిల్లా విద్యాశాఖాధికారులకు, ఆగస్టు 15 లోగా ప్రతి జిల్లాలోని గ్రంథాలయాల భోగట్టాను గ్రాంటు పొందవలసినవి, రికగ్నిషన్ కావలసినవి దరఖాస్తులు సేకరించి పంపవలసిందిగా ఆదేశించి యున్నారు.

కాబట్టి ప్రభుత్వ సహాయముకు పొందగోరు గ్రంథాలయాల వారు తమ తమ దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారిగారికిపంపి జులైమాసములోగా వారిచే తమ తమ గ్రంథాలయములు తనిఖీ చేయబడేటట్లు చూచుకొనవలసినదిగా కోరుచున్నాను. అవకాశము జారవిడిచిన తరువాత ప్రభుత్వ సహాయము లభించుట దుర్లభమని వేరే చెప్పనవసరంలేదు. ఈ విషయంలో తగిన సలహా సంప్రదింపులు, మన జిల్లా గ్రంథాలయ సంఘమునుండి పొంది గ్రంథాలయోద్యమానికి తోడ్పడతారని విశ్వసిస్తున్నాను

ఖమ్మం జిల్లాలోని గ్రంథాలయాల వారు తదితర వివరములకూ, ప్రభుత్వమునకు పెట్టుకొను దరఖాస్తు ఫారముల నమూనాలకు, జిల్లా గ్రంథాలయ సంఘం, ఖమ్మంమెట్టుకు వ్రాసి బడయవచ్చును.

నూలువస్త్రాల ఎగుమతి ప్రోత్సాహక పథకం

1961 మార్చి 31వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 2

భారత ప్రభుత్వం నూలువస్త్రాల ఎగుమతి ప్రోత్సాహక పథకాన్ని 1961 మార్చి 31వరకూ పొడిగించారు. 1958 అక్టోబరులో యీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మిల్లులు, చేనేత సహకార సంస్థలు ఎగుమతిచేసే నూలువస్త్రాలు, చేనేత వస్త్రాల పరిమాణాన్నిబట్టి, లాగ్గుతారు అద్దకపు రంగులు, వస్త్రపరిశ్రమకు అవసరమయిన రసాయనాలు కొంత మొత్తంలో దిగుమతిచేసుకోడానికి ఈ ప్రోత్సాహక పథకంక్రింద లైసెన్సులు మంజూరు చేస్తున్నారు.

ఎగుమతుల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం కల్పించ గలందులకయి, ఈనెల ఏప్రిల్ 1వ తేదినుంచి చేనేత వస్త్రాలు చేతిఅద్దరం వస్త్రాలు ఎగుమతిచేసే వారికి ఇదివరకు కన్నా ఎక్కువరేటున పైరశాల సరుకులు దిగుమతి చేసుకోనివ్వడానికి నిశ్చయించారు.

ఎగుమతిచేసే ప్రతి నూరు గజాల చేనేత, చేతిఅద్దకంవస్త్రానికి ఇదివరకు వలె రు. 10 కాక, రు. 15 విలువగల అద్దకపు రంగులు మొదలయిన వాటిని దిగుమతిచేసుకోనివ్వడానికి నిశ్చయించారు. బరువునుబట్టి జరిగే ఎగుమతుల విషయంలో అనుమతించే దిగుమతుల విలువను ప్రతి 25 పౌనులకు రు 7 50 నుంచి రు. 10కు పెంచారు.

ఎగుమతుల ప్రోత్సాహక పథకం క్రింద సరుకును దిగుమతి చేసుకునే హక్కు సంపాదించే మిల్లులపై కొన్ని రకాల అద్దకపు రంగులను దిగుమతి చేసుకొనే విషయంలో ఇప్పుడు విధిస్తున్న నిర్బంధాలను అర్హతనుబట్టి సడలించ డానికి ప్రభుత్వంనిశ్చయించింది. సరుకు దిగుమతికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ జవుళి కమిషనరుకు దరఖాస్తు చేసేటప్పుడు తమవిషయంలో ఏయే నిర్బంధాలు సడలించాలో మిల్లుయజమానులు స్పష్టంగా పేర్కొనాలి అయితే యీ సడలింపులు, ప్రస్తుతం దిగుమతులు నిషేధించిన అద్దకపు రంగుల విషయంలో మాత్రం వర్తించవు. అంతేకాక మిల్లుయజమానులు తాము దిగుమతి చేసుకునే రసాయనాలను అద్దకపు రంగులను స్వంత ఉపయోగం నిమిత్తమే వాడుకోవలసివుంటుంది. ఇతరులకెవ్వరికీ విక్రయించరాదు.

కొత్తగా ఎగుమతి ప్రారంభించిన మిల్లుల విషయంలో అవి యెంతవిలువగల సరుకుని దిగుమతిచేసుకోవచ్చును అనేది నిర్ణయించడానికి 1959 జులై 1—1960 జూన్ 30 నడిమి కాలాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు. లేదా మగ్గంఒకటికి రెండేసివేల రూపాయల విలువగల సరుకును దిగుమతిచేసుకోనిస్తారు. ఇందులో ఏమొత్తం ఎక్కువ? అయితే యజమానులు ఆ మొత్తము మేరకు దిగుమతులు చేసుకోవచ్చును.

స్త్రీ జీవితములో ఏడు దశలు

స్త్రీ అంటే?

సంస్కృత కావ్యాలలో స్త్రీని "చంద్రునివంటి ముఖముగలది, లతల వలె వంపులు తిరిగినది. తీగెలవలె ఎల్లవేళల పురుషుని ఆనుసరించి ఉండగోరునది, గడ్డిపోచలవలె కంపించునది, తామర తూండ్లవలె సన్నమైనది, పుష్పములవలె వికసించునది, ఆకులవలె తేలికైనది, లేడివంటి కన్నులు కలది, ఉదయకాలపు నీరెండలవలె ఆనందము కల్గించునది, మొయిలువలె కన్నీరు కార్చునది, గాలివలె నిలకడలేని చిత్తముగలది, కుందేలువలె పిరికితనము గలది, నెమలివలె గర్వము కలది, పులి చర్మమువంటి మెత్తని శరీరము గలది, అగ్నివలె ప్రజ్వరిల్లగలది, హిమమువలె చల్లనైనది, ఎల్లప్పుడు మాటలాడగోరునది, కోయిలవంటి కంఠముగలది" అని వర్ణించిరి.

పురుషునికి "స్త్రీ లేకపోయిననూ కష్టమే ఉన్ననూ కష్టమే"నని కావ్యాలు సారాంశం తేల్చినవి. ఇది తెలివైన మాట.

స్త్రీత్వం అనగానేమి? అంటే-స్త్రీలో స్త్రీత్వం ఉండునదెప్పుడు? యుగ యుగాలుగా ఇప్పటికీ ఎవరికీ అంతుబట్టకుండా ఉన్న పరమ రహస్యమిది. స్త్రీని ఉద్దేశించి కవన మల్లినవారు కలరు.కథలు వ్రాసినవారుండిరి. స్త్రీకి తాత్త్విక నిర్వచనం చెప్పినవారూ కలరు. విజ్ఞాన శాస్త్ర రీత్యా స్త్రీ అంటే అర్థం చెప్పినవారిని ఎరగుదుము. అయిననూ ఆ పరమ రహస్యం అభేద్యముగానే మిగిలిపోయినది.

ఈ పరమ రహస్యంలో కొన్ని అంశాలనైనా పరిష్కరించు తలంపుతో రచించిన గ్రంథమొకటి ఇటీవల అమెరికాలో వెలువడినది. ఈ గ్రంథం పేరు "స్త్రీ జీవితంలో ఏడు దశలు" (ది సెవెన్ ఏజెస్ ఆఫ్ వుమన్) వ్రాసినవారు వాషింగ్టన్ నగరంలో ప్రముఖ స్త్రీ ఆరోగ్య శాస్త్ర ప్రవీణురాలు డాక్టర్ ఎలిజబెత్ పార్కర్ అనునామె.

ఈ గ్రంథం సులభ గ్రాహ్యమును, సరళ శైలిలో విజ్ఞాన శాస్త్ర పరిచయం లేనివారికి సహితం అర్థమగు భాషలో ఉన్నది. స్త్రీ జీవితంలోగల ఏడు ముఖ్య దశలు ఈ గ్రంథంలో వివరించబడినవి. స్త్రీ శరీరము, మనసు ఎటుల నిర్మాణమై ఉండునదీ, అవి ఎట్లు పనిచేయునదీ ఇందు సవివరంగా వర్ణించబడినది. స్త్రీ జీవితమందు ఆయా దశలలో ఇది ఆ దశల కనుగుణంగా ఎట్లు మార్పు చెందునదీ చూపబడినది.

"ఇటుల మార్పులు వచ్చునన్నదొక చిరకాల పరమ సత్యము. అయితే ఈ మార్పులు జరుగు తీరును గురించి తెలియవచ్చిన దిటీవలనే"నని డాక్టర్ పార్కర్ తన గ్రంథంలో అన్నది. ఈ దశలివి.

మొదటి దశ-తల్లి గర్భంలో పిండోత్పత్తి అయినదాది జనన మొందువరకు మొదటి దశ.

రెండవ దశ శిశు ప్రాయమునుండి బాల్యమువరకు రెండవ దశ. ఈ దశలో పెంపు, పరిణామము ముఖ్యముగా జరుగునవి.

మూడవ దశ యవ్వనము. ఈ దశలోనూ పెంపు జరుగుతూ ఉండును. అయితే లైంగికావయవాభివృద్ధి కూడా ఈ దశలో జరుగును. "బాలిక పనితగా మారు దశ ఇది".

నాల్గవ దశ: రజస్వల దశ. ఈ దశలో శరీరము వికసించి నిండు రూపమేర్పడును. స్త్రీ లక్షణము అభివృద్ధి చెందునదీ దశ. అయిదవ దశకు తగినట్లు శారీరశాభివృద్ధి జరుగును.

ఆయిదవ దశ: వివాహమై మాతృత్వమును సంతరించుకొని సంతానమును బడయుదశ. భర్తృ సంపర్కమున కనుగుణముగా సంతానోత్పత్తి, సంతాన శక్తి, నిస్సంతుశక్తి వంటి సమస్యల సర్దుబాటు జరుగుదశ. "ఈ దశలో స్త్రీ స్వీయ సామర్థ్యము చెడకుండా భర్త అవసరములను నిండుగా తీర్చగలిగి సంతానపు అవసరములను తీర్చగల్గి ఉండుటవసరము" అని డాక్టర్ పార్కర్ వ్రాసినారు.

ఆరవదశ: స్త్రీలో సంతానశక్తి (ఒక్క సంపర్క విషయములోనే గాదు) క్షీణించుదశ. ఇది భయంకరమైనదేమీ కాదు. సంతానోత్పత్తి, సంతాన పోషణ భారముల నుండి విముక్తి ఈదశలో ప్రారంభమగును.

చివరిదశ: ఇది ప్రశాంతమైనకాలం. "ఇది దాదాపు ఒక కొత్త యుగము. ఏలయన ఈనాడు అమెరికన్ మహిళకు ఈదశ ముప్పైన్నటికంటెను దీర్ఘకాలికమూ, ఆరోగ్యప్రదమూనై ఉంటున్నది. మానవుల అనుభవములో సంభవించిన సమగ్రమైన వుండు దశ" అని డాక్టర్ పార్కర్ భావము.

రాజ్యవ్యవహారములందేమి, వాణిజ్య విషయములందేమి, యాత్రలందేమి, విజ్ఞాన శాస్త్రమునందేమి కడకు కళలందు సహితము స్త్రీ ఏనాడూ ముందడుగు వేయలేదని డాక్టర్ పార్కర్ మున్నుడిలో వ్రాసినది. వీటివట్ల స్త్రీ ఎన్నడూ ఆసక్తి చూపలేదు.

"చరిత్ర అంతటా స్త్రీ దృష్టిలో జీవిత సాఫల్యం విజయాలనుబట్టి గాక..... మానవత్వ సంబంధాలనుబట్టి... స్త్రీత్వములో సిద్ధి పొందటాన్నిబట్టి నిర్ణయించవలెనని భావించబడింది".

"అన్నిటికంటే స్త్రీగా ఉండటమే ఆమెకు నచ్చినది".

— లిన్‌పూల్

జపాన్‌లో సేద్యం

శ్రీ ఏగూరు చిన్నప్ప, (ఎం.ఎల్.ఎ.)

[ఇటీవల జపాన్, దూరప్రాచ్య దేశాలలో పర్యటించివచ్చిన శ్రీ ఏగూరు చిన్నప్ప (మహబూబ్ నగరం) జపాన్ వరిసేద్యాన్నిగురించి తానుగమనించిన అంశాలను యీ వ్యాసంలోవివరించారు. తెలంగాణలో వాడుకలోఉన్న పరిభాషనే ఉపయోగించారు—సం॥]

టోక్యోనగరంనుండి 10 మైళ్ళ తర్వాత ఎటుచూసినా వందలమైళ్ల పంటభూములేకనిపిస్తాయి గ్రామాల మధ్య ఎడారులు, మైదానాలు అనలు కనిపించవు. జపాన్ నగరాలలోకూడ ఎక్కడ కొద్దిగాస్థలంఉంటే అక్కడ కూరగాయలతోటగాని వరిగాని పండిస్తారు.

నేను క్యియటో-నారా నగరాల మధ్య ఒకగ్రామంలోదిగి అక్కడివ్యవసాయమును చూశాను మేనెల చివర వరకూ బుడ్డగోధుమచేలు కోతలు పూర్తయినవి. అందులోనూ, బీడుగా ఉన్న పరిపాలములలోనూ కర్రెట్లు ప్రారంభించినారు. ఒకవైపువరినారులన్నీ పెరిగి నాటుకు సిద్ధంగాఉండెను రైతులు మోకాళ్ళవరకూ రబ్బరు బోళ్ళు వేసుకొని చిన్న చిన్న ట్రాక్టర్లతో పొలముదున్నుచు కర్రెట్లుచేయుచుండిరి. మరికొందరు ఒకే ఎద్దును నాగెలకుకట్టి దున్నుచుండిరి. సాధారణముగా ఒకఎద్దుతోనే దున్నడము, గొర్రురొప్పడము అంతయు జరుగుతుండును. ఇక్కడ మనవలె రెండు ఎద్దులతో దున్నడమనేది అసలుజరగదట. ఎద్దులుకూడ పెద్దవిగాక బుడ్డగా చిన్నవిగా యుండును.

గుర్రములతో సేద్యం

సాధారణంగా ఎద్దులను ఉపయోగించినమాదిరిగానేగుర్రములతోకూడ దున్నుదురు. గుర్రములు పైజులో మధ్యరకంగాఉండును. మెడకు కడెం వేయుదురు. గాంకూర, జీనుకూడ ఉండును. ఇరువైపుల కడెమునకు తాళ్ళువేసి వెనకకళ్లయొద్ద నాగెలకు అమర్చెదరు. సాధారణంగా ఇనుపనాగెళ్లను వాడుచుందురు ఎద్దుకు కూడ ముగుతాడు మెడకు కడెం ఇదేమాదిరిగాయుండును కాడిమాను లేకుండును.

పొలముదున్నికర్రెటుచేయుపద్ధతి

మొదట పొలములో కట్టిన బందములలో పెద్ద సవిరెపారతో (పారకొన నాల్గుపాయలుగా నుండును) నిలబడియే ముక్కలుముక్కలుగా పొలము నరుకుచుందురు. నీరు విడిచి, ట్రాక్టరుతో రెండువైపులు పొడవు వెడల్పు దున్నుదురు.ఎద్దు,గుర్రముతో మూడుసార్లు దున్నుదురు. తరువాత గొర్రురొప్పుదురు.లేక పడ్లర్ నుపయోగింతురు. బందములుమాత్రము నలువైపుల చక్కగాను లెవెలింగ్ సరిగా యుండును.

ఎరువువేయుపద్ధతి

వరిగడ్డిఎక్కువగానీరుయుండటము వలన చెడిపోవుచుండును. అందుకు కట్టలు చిన్నవిగాకట్టి చిన్నచిన్నకుచ్చెలుగామధ్యనఒండుగ్రామట్టివేసి ఎరువుగా సిద్ధముచేయుదురు. ఇట్టి ఎరువులు. ఏదోకొద్దిగా దొరికిన చేడ, తదితర దేశీయ ఎరువులు దున్నకపూర్వమే బందములలో చిన్నబొడ్డెలుగా నేయుదురు.ముక్కలుగానరికి ఒకసారిదున్నిన తర్వాత కర్రెట్లో సూపర్ ఫాస్ఫేట్ వంటి రసాయనిక ఎరువులు ఉపయోగింతురు. ఎరుసాలుచేసిన తదుపరి పచ్చి ఎరువులు. ఆకులఅలముద్రొక్కుదురు. ప్రక్కనఉండే ఒడ్లపైగడ్డి ఆకులఅలమునంతా మిషన్‌లతో కత్తిరించి కర్రెట్లో వేయుదురు. తర్వాత ఎరుసాలుచేయుదురు. అమోనియంసల్ఫేట్ సాధారణముగా కర్రెట్లో యేర్పాటుతువరకో రైతులువాడుతారు. చాల బలహీన స్థితిలోఉండే పొలములకు మాత్రమే తక్కిన రైతు లంతా నారువేసిన 15 లేక 21 రోజులకు అమోనియంవాడుతారు. మళ్ళీ 4 మాసములలో రెండుసార్లు వాడుతారు. ఎకరానికి2బస్తాలు సూపర్, 1బస్తాఅమోనియం సాధారణముగా వాడుతారు.

వరినారు పోయుపద్ధతి

ఒక బందంలో దుక్కి బాగాదున్ని గజం లేక గజన్నర వెడల్పులో వారలుకట్టి మధ్యకాలువలలో నుండి నీరుపోవునట్లుచేసి విత్తులుచల్లుదురు నారుకుకూడ మొదట సూపర్ తర్వాత కొద్దిగా అమ్మోనియం చల్లుదురు. 15 లేక 20 రోజులలోనే నారు పీకుదురు.

నారువేయుపద్ధతి

నారుపీకినతర్వాత చిన్న చిన్నకట్టలు కట్టి ముందు కట్టలన్నిటినీబందులలో పరిచెదరు. ఆడవాళ్లు మొగవాళ్లు అందరు నారువేయుదురు రెండుపెద్ద గజన్నర కల (కర్రెట్టె) లకు సన్నని తాడుకట్టి యిరువైపులగుజిభూమిలో గుచ్చి భాగములుగా పంచుకొని నారువేయుచుందురు నారుమొక్కలు 2నుండి 4 (కొందరు 5) వరకూ కూడ వేయుచుందురు వెడల్పుఎటుచూసినా 10నుండి 12అంగుళాలవరకూఉండును ఇరువైపుల చాళ్లు చక్కగా కనిపించేటట్లు తప్పక వేయుదురు.

వీడరు నడుపుట

పదిరోజులు 15 రోజులలో తప్పక వీడరు నడుపుదురు. 4సార్లు కొందరు 5సార్లు నడుపుతారు. సాధారణంగా మళ్ళీ కలుపుతీసే అవసరమే ఉండదంటారు. బందములలో నీరు మాత్రము అతిఎక్కువగా ఉండక ఒకే మోస్తరుగా పెడతారు.

ప్రభుత్వసహాయం

పొలాలమధ్య చిన్నరహదారులు, అక్కడక్కడ ప్రభుత్వ వ్యవసాయ శాఖ పరిశ్రమలు, కర్మాగారములు ఉండును. ప్రతిరైతుకు ట్రాక్టరుతో బాటు చిన్నట్రాలీయుండును. చేలు కోయడంతోటే ట్రాక్టరుకు ట్రాలీని తగిలించి అందులో అన్నివస్తువులు వేసుకొని బురదలోనుండి కళ్లమునకు తీసుకొని వస్తారు, బురదలేనిచో గుర్రము లేక ఎద్దును ట్రాలీకిఉపయోగింతురు.

నేను ఆగ్రామములో పొలములు పరిశీలిస్తుండగా ప్రభుత్వ వ్యవసాయ శాఖవారు రెండుసార్లు మోటారు సైకిళ్లపైన, సైకిళ్లపైనవచ్చి ట్రాక్టర్లు పరిగాపనిచేయుచున్నవో లేదో యింకా ఏమైనా యిబ్బందికలదో అని విచారించుకొని పోవుచుండిరి. ఏదైనా యిబ్బంది కలిగిన వెంటనే సమీపమున ఉండే కార్మాగారమునకు కొనిపోయి గాని ఇంజనీర్‌ను అక్కడికి రపించి గానిబాగుచేయుచుందురు. ఉద్యోగులు అతిశ్రద్ధతో వ్యవహరిస్తూ రైతులతో చాలసభ్యతతో సామరస్యంతో మెలుగుతారు.

నీటివసతులు

జపాన్‌లో పెద్దపెద్దఆనకట్టలున్నవి నీరుకాల్వలద్వారా విడుస్తారు. కొన్నిచోట్ల లిఫ్టుయిరిగేషన్‌కూడ ఉంది సాధారణంగా మేనెల చివరివరకూ వరినారులన్నియువేయుట పూర్తియగును. జపాన్ భూములు అతిసారవంతమైనవి. ఒండ్రుమట్టి కొన్నిపొలాలలో చాల ఎరువురంగులోనూ, కొన్నిచోట్ల అతినలుపుగా కొన్నిచోట్ల అతితెల్లగా మెత్తగా ఉంటుంది,

వరిపంట

ప్రత్యక్షంగా పంట సిద్ధమయ్యే సీజన్ కానందువల్ల చూసే అవకాశం నాకులభించలేదు. కొయ్యగడ్డియొన్ను చూడటం, మిగిలినవివరాల్ని తెలుసుకోవడంజరిగింది. దీనినిబట్టి కొయ్య 85నుండి 85పిలకలవరకూ ఉన్నది. వెన్ను ఎక్కువలోఎక్కువ ఒకఅడుగు వరకూ యుండును. సాధారణంగా వాండ్లచెప్పినప్రకారం అంచనావేస్తే ఎకరానికి సరాసరిని 45బస్తాలు పండుతుందని అంచనా. తెగుళ్లులేకపోతే 50బస్తాలవైబడి పంటలభిస్తుందటకూడ

రాత్రింబవళ్లు రైతులకృషి

మొత్తముమీద రైతులు రాత్రింబవళ్లు అతిశ్రద్ధతో పనిచేస్తుంటారు ఉదాహరణకు ఒకచోట రాత్రి 8 గంటల సమయమున ఒకచోటలైట్లుఉండటం చూశాను. స్త్రీలు, పురుషులు. బాలురు అంతా అంతప్రొద్దుపోయినా యింకా వరినారు వేయుచునేయుదిరి. నేను చూసినంతలో జపాన్‌లో ఎక్కువగా వరిచేలు. తరువాత బుడ్డగోధుమచేలు, బటానీలు, రకరకాలైన కూరగాయలు. ఉల్లిపాయ విస్తారంగా కనిపించినవి.

మనమూసాధించవచ్చు

జపాన్ రైతుల శ్రమ, శాస్త్రీయ సేద్యపద్ధతులు, ప్రభుత్వవిస్తృత సహాయం మనదేశంలోకూడ ఉంటే మన భూములలోనూ ఎకరానికి 45 బస్తాల పంట పండించడం ఏమంత కష్టంకాదు నేనుగమనించినంతవరకూ వివరాలు వ్రాశాను. మనరైతులు, ప్రభుత్వం వాటిని గ్రహించగలరని ఆశిస్తున్నాను

క్యూబాచే బ్రిటిష్‌నూనె శుద్ధి కర్మాగారస్వాధీనం

లండన్, జూలై 3

హవానాలోని బ్రిటిష్ నూనెశుద్ధి కర్మాగారాన్ని క్యూబాప్రభుత్వం వశపరచుకోవడంపై బ్రిటిష్‌ప్రభుత్వం తనఆందోళనను వ్యక్తంచేసినది. ఈవిషయమై ఎట్టిచర్యలు తీసుకోవాలో బ్రిటిష్‌ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

లేఖావళి

స్కూల్ ఫైనల్ తెలుగు పఠనీయ గ్రంథము 1961

ఆర్యా!

1961వసంవత్సరం స్కూలుఫైనల్ తెలుగు పఠనీయ గ్రంథంలో శ్రీమదాంధ్ర మహాభాగవతంలోని గజేంద్ర మోక్షకథ ప్రచురింపబడింది. దానిలో నిది యీక్రింది పద్యము. ఇది స్కూల్ ఫైనల్ పఠనీయ గ్రంథంలో 87వ పుటలోనిది.

కం॥ అడిగెదనని కడువడిఁజను
నడిగినఁదను మగుడనుడుగఁడని
నెడనుడుగున్
వెడవెడ చిడిముడి తడబడ
నడుగిడునడుగిడదు జడిమనడుగిడు
నెడలన్॥

పైపద్యంలోని రెండవపాదంలో ముద్రణదోషమున్నవి. రెండవపాదంలో "నెడ" అనేది మూలంలో లేనేలేదు. నుడుగఁడనియనేది తప్పు నుడువఁడనియనేది యొప్పు. నెడనుడుగున్ అనరాదు. నడయుడుగున్ అనవలయును ఈదోషాలవల్ల పద్యభావం చెడిపోయింది. పైపద్యాన్ని యీ విధంగా చదువుకోవాలి.

కం॥ అడిగెదనని కడువడిఁజను
నడిగినఁదను మగుడనుడువఁడని
నడయుడుగున్
వెడవెడ చిడిముడి తడఁబడ
నడుగిడునడుగిడదు జడిమనడుగిడు
నెడలన్॥

ఇట్లు

కోగంటి దుర్గామల్లికార్జునరావు

పామర్రు

ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్, నల్లగుట్ట

ఆర్యా!

డి.పి.ఐ. సర్క్యులర్ ప్రకారము ప్రతిస్కూల్‌లో పరీక్షలో తప్పిన బాలబాలికలకు తిరిగి పరీక్షలు జరిపియుండిరి. కాని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ నల్లగుట్టలో మాత్రముజరుపలేదు. దీనికికారణము ప్రధానోపాధ్యాయినిని అడుగగా, "మాకు అటువంటి సర్క్యులర్లు యెన్నివచ్చినప్పటికి మేము తిరిగి పిల్లలకు పరీక్షలు పెట్టదలచుకోలేదు" అనితెలిపిరి. అయితే ఇంతబహిరంగముగా వెలువడినసర్క్యులరునే అజాగ్రత్తగాచూస్తే, రహస్య సర్క్యులర్లను యెంతవరకు జాగ్రత్తగా అమలుజరుపుచున్నారో ఊహించుకొనవచ్చును.

ఈసర్క్యులరుచూచి చాలావరకు బాలబాలికలుసంతోషపడిలాభముకూడపొందియుండిరి. కాని,నల్లగుట్ట బాలికలకు ఫలితము లభించలేదు. ఇలా జరుగుతుంటే ఆస్కూల్ కమిటీకూడ యేమిచేయలేకుండావుండడము శోచనీయము.

అదియుగాక యీ స్కూలులో పిల్లలవద్దనుండిఅనేకవిధములుగా ఫీజులు వసూలుచేయుచున్నారు. అసలు ప్రభుత్వ స్కూల్‌లో ఫీజులెందుకు? పేరుకుమాత్రముప్రభుత్వపాఠశాలలో యేవిధమైనటువంటి ఫీజులు వసూలుచేయడము లేదని పత్రికలలో ప్రకటించడము. తిరిగి ప్రతిపిల్ల లేక పిల్లవాని వద్దనుండి 8లేక10రూపాయలవరకు వసూలుచేయడము ఎందుకనిఅడుగగా అడ్మిషన్ ఫీజుఅనడము. ఈఅడ్మిషను ఫీజు కాకుండ, యింకా యితరఫీజులు వసూలుచేయడము. రూము కట్టుచున్నామని వేరేఫీజు. పెడ్డువేయుచున్నామని వేరేఫీజు. అడ్మిషన్ కాగితమునకు నాలుగు అణాలు వసూలు చేయడము, ఈవిధముగా ప్రభుత్వ స్కూల్‌లోనే జరుగుచున్నదంటే యితర స్కూల్‌లో యెంతజరుగుచున్నదో ఊహించుకొనవచ్చును.

కావున యీనల్లగుట్ట స్కూల్‌లో పరీక్షయందు తప్పిన బాలికలకు తిరిగి పరీక్ష జరిపించవలయును, ప్రభుత్వ పాఠశాలలో యేవిధమైనటువంటి ఫీజులు వసూలు చేయకుండా చూడవలయును అని కోరుతున్నాను.

ఈ పైవాటిపై ప్రభుత్వము శ్రద్ధ వైకొని, అతిత్వరలో చర్యతీసుకొనగలదని నమ్ముచున్నాను.

ఇట్లు

బి. పాండు

నల్లగుట్ట

భూసంస్కరణ బిల్లు

అయ్యా!

మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు 80-6-60న శాసనసభలో ప్రవేశపెట్టిన భూవసతి పరిమితి బిల్లునిచూస్తే ఏదో కంటినీరు తుడవటానికి ప్రవేశపెట్టినట్లుగా కనిపిస్తోంది కాని చిత్తశుద్ధితో చేసే పనిలాలేదు.

ఆవడి జాగపూర్ కాంగ్రెస్ తీర్మానములనుంచి భూసంస్కరణలు ప్రవేశపెట్టుతామని వాగ్దానములు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఈ బిల్లుని ప్రవేశపెట్టటం కొండనిత్వి ఎలకని పట్టినట్లువుంది. భూసంస్కరణల ఆశతో, సోషలిస్టు సమాజ నిర్మాణం ఎరలో అభివృద్ధి కాముకులైనపెక్కుయువకులు కాంగ్రెసు సంస్థలో చేరారు. వారి ఆశలన్నీ అడియాసలు అయ్యాయి ఇప్పుడు.

భూసంస్కరణలు తేవడం ఇష్టంలేకపోతే వారికి కష్టంగావుంటే ధైర్యంగా స్వతంత్రపార్టీలాగ సంస్కరణలకు వ్యతిరేకత ప్రకటింపవచ్చుగా ఇలా వాగ్దాన భంగం చెయ్యటం ఎందుకు?

నిజామాబాద్
3-7-60

ఇట్లు

కాశీభట్ట

సుబ్రహ్మణ్యం.

మాజీఅమెరికా అధ్యక్షునితో సరిసమానముగా సమ్మానం

భారతీయబాలిక రాణీ పంజాబీ

శాన్‌ఫ్రాన్సిస్కో, జూలై 3

75 ఏళ్ళ మాజీ అమెరికా ప్రెసిడెంట్‌తోపాటు, 15 ఏళ్ళ భారతీయ బాలిక కూడా దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది.

ఇక్కడి భారత కాన్సల్ జనరల్ ఖుషీ ఎల్. పంజాబీ. లతాపంజాబీల కుమార్తె రాణీ కె.ఎల్. పంజాబీకి అదృష్టం దక్కింది

సమితి చార్టరుపై సంతకాలుజరిగిన 15వ వార్షికోత్సవంలో అరాణీఅంతర్జాతీయ ఇతివృత్త బాలికగా ఎన్నుకొన్నారు. సమితి జన్మస్థానంలో 5,000 మంది ప్రేక్షకుల సమక్షాన మాజీ ప్రెసిడెంట్ హారీ ఎస్. ట్రూమన్‌తో ఆమెకుకూడా గౌరవసమ్మానాలు జరిగినవి.

మిస్ పంజాబీ ఇతివృత్త బాలిక పోటీలో గెలుపొందినదని, దానిని ఏర్పాటుచేసిన సంస్థా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిసెస్ డేవిడ్ హారిమన్ తెలిపింది.

"15వవార్షిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని, అంతర్జాతీయ జీవితంలో వివిధఅనుభవాలుగల 15ఏళ్ల బాలిక కావాలనిమేముకోరుకొన్నాం. తటస్థరాజ్యాల్లో ఒకదానినుంచి ప్రతినిధి దొరికితే బాగుండునని మేము ఎంతో ఆతృతతో వేచియున్నాం" అన్నదామె.

ఈఅర్హతలన్నీ మిస్ పంజాబీలో ఉన్నవి. 1945 జనవరి 10వతేదీని బొంబాయిలో జన్మించినఆబాలిక తన మూడవఏటనే తల్లిదండ్రులతోమాతృదేశం వదిలివిదేశాల్లోనివసింపసాగింది. టర్కీ, ఇరాన్, పాకిస్తాన్, బ్రిటిష్ తూర్పుఆఫ్రికా, తాయిల్యాండు,అమెరికా- ఈరేదేశాల్లో ఆమెసగటుదేశానికి రెండేళ్ళ వంతుననివసిస్తూవచ్చింది

శాన్‌ఫ్రాన్సిస్కోలోని నాటర్ డామ్ డెస్ విక్రోచైర్స్ హైస్కూల్లో ఆమె సీనియర్ విద్యార్థిని. అక్కడ అత్యుత్తమ విద్యార్థినిగా పేర్గాంచింది.

"ఎప్పుడోఒకప్పుడు మా దేశపు ఫారెన్ సర్వీసులో చేరి ఉద్యోగంచేద్దామని ఆశిస్తున్నాను ఒకప్రభుత్వం ప్రజలకు నిజంగా ప్రాతినిధ్యం వహిస్తున్నట్లయితే ప్రతికుటుంబానుంచిఒక్కొక్క వ్యక్తి అయినా ఆప్రభుత్వంక్రింద జాతీయసేవకు అంకితంకావాలని మేము ఎంతోతీవ్రంగాభావిస్తుంటాం" అన్నదిరాణి,

---

గాజుపలకలపరిశ్రమ

టారిఫ్ కమిషన్ విచారణ

బొంబాయి, జూలై 3

1960 డిసెంబరు 31వతేదీ తర్వాత కూడా గాజుపలకల పరిశ్రమకు రక్షణ కొనసాగించడం విషయమై టారిఫ్ కమిషను బహిరంగవిచారణప్రారంభించింది. ఈసందర్భంలో కమిషను సభ్యుడు డా॥ ఎస్. కె. మురంజన్ ప్రసంగిస్తూ ఈపరిశ్రమ రక్షణపొందిన 10 ఏళ్ళలోను దాంతత్పత్తిసామర్థ్యం, ఉత్పత్తి బాగాపెరిగాయనీ, ఉత్పత్తుల రకాలుకూడా పెరిగాయనీఅన్నారు. ఈపరిశ్రమకు 1957లో 1066 లక్షల చదరపు అడుగులగాజుపలకలనుఉత్పత్తి చేసే సామర్థ్యం ఉండేదనీ, ఉత్పత్తి సామర్థ్యం ఇప్పుడు 1966 లక్షల చదరపు అడుగులకు పెరిగిందనీ దేశంలో ప్రస్తుతం ఉత్పత్తిసాగిస్తున్న 4 కార్ఖానాలకు తోడు మరో 2 కార్ఖానాలు మద్రాసులో ఉత్పత్తి ప్రారంభించనున్నాయనీ అన్నారు. రక్షణపొందిన కాలంలో ఉత్పత్తులనాణ్యంకూడా పెరిగిందన్నారు. రక్షణపొందుతున్న పరిశ్రమలు ఉత్పత్తివ్యయాన్ని తగ్గించి వాడకందార్లకు తక్కువఖరీదుకు సరుకు సప్లయిచేయడం అవసరమని డా॥ మురంజన్ ఉద్ఘాటించారు ఆనంతరం విచారణ ఏయేవిషయాలను గురించి జరపాలి? క్రిందటినివేదికలో కమిషనుచేసిన సిఫార్సులను ఎలా అమలుజరపాలి? పరిశ్రమ ఇటీవల ఏమాత్రంప్రగతిసాధించింది? దేశంలో యీ ఉత్పత్తులకుగలగిరాకీ ఎంత అనే విషయాలనుగురించి సవివరంగా చర్చ జరిగింది. జరుగుతున్నసంవత్సరంలో దేశంలో 10 కోట్ల చదరపు అడుగుల గాజుపలకలు అవసరం కావచ్చుననీ, వచ్చే 3ఏళ్ళలో గిరాకీ ఏడాదికి నూటికి 15వంతులచొప్పున పెరగవచ్చుననీ సమావేశంలో పాల్గొన్నసభ్యులు అభిప్రాయపడ్డారు. ఉత్పత్తిదార్లు, దిగుమతిదార్లు, వాడకందార్లు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు యీవిచార

స్వాతంత్ర్య పథంలో నైజీరియా పురోగమనం

ఆఫ్రికాలో బ్రిటన్ అధీన ప్రాంతాలన్నింటిలో ఎక్కువ జనాభాగల నైజీరియా సమాఖ్య స్వాతంత్ర్య పథంలో పురోగమిస్తున్నది. అక్టోబరు మొదటి తేదీనుంచీ కామన్వెల్తులో సభ్యత్వంగల స్వతంత్ర దేశమవుతుంది నైజీరియా.

పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో చక్కటి శిక్షణ తుణ్ణంగా పొందినది నైజీరియా. అపూర్వమైన పద్ధతిలో ప్రశాంతంగా మెల్లిమెల్లిగా స్వాతంత్ర్య పథాన్ని చేరుకున్నది. రాజకీయ బాధ్యతలతో పరిపాలన నిర్వహించగల ఆఫ్రికన్‌లు తయారైనారు.

ప్రశాంత పరిణామం: ఆవేశ కావేషాలనేవేమీ లేకుండా, చుక్కనెత్తురు కారకుండా స్వాతంత్ర్యాన్ని సాధించుతోంది నైజీరియా. పశ్చిమ నైజీరియా నాయకులలో ఒకరు అన్నట్టు ఒక్క తుపాకి గుండయినా పేల నవసరం లేకుండానే స్వాతంత్ర్యంసిద్ధించబోతోంది నైజీరియాకు. క్రమవద్ధతిలో రాజకీయ శిక్షణ పొంది స్వరాజ్యం సాధించిన రాజ్యాల పేరు చెప్పాలంటే, ఇటువంటి శిక్షణవల్ల కలిగే ప్రయోజనాలను నిరూపించాలంటే నైజీరియా అనుభవం సంగతే చెప్పాలి. స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా పిలైనంత చక్కగా తన దేశ పరిపాలనను నైజీరియా నిర్వహించుకునేట్టు శాయశక్తులా యత్నిస్తోంది బ్రిటన్.

స్వపరిపాలనకు "కట్నం": ఆరవై సంవత్సరాలలో తిరిగి చెల్లించే పద్ధతిలో అక్టోబరు మొదటితేదీనుంచి నైజీరియాప్రభుత్వానికి పౌ॥1,20,00000 లు అప్పుగా ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ఇటువంటిది ఇదివరకెన్నడూ జరగలేదనీ నైజీరియా స్వతంత్ర దేశాలలో చేరడానికి ఇచ్చిన "కట్నం" మాదిరి ఉన్నది ఈ అప్పు అనీ నైజీరియా ఆర్థికమంత్రి అభివర్ణించారు. పాఠశాలలోని బహుమతులన్నీ పొంది విద్యాభ్యాసం పూర్తిచేసి తరువాత చదువుకొనసాగించడానికి ప్రత్యేక ఉపకార వేతనంతో పాఠశాలను వదలి వెళ్ళుతున్న విద్యార్థి మాదిరున్నది నైజీరియా. సాంకేతిక సహాయ పథకం ప్రకారం కూడా నైజీరియాకు ధనసహాయం లభిస్తుంది- ముఖ్యంగా విద్యాసౌకర్యాల అభివృద్ధి పథకాలకు.

ఆఫ్రికా దేశాలన్నింటిలో విద్యాసౌకర్యాల విషయంలో ఇప్పటికే ఎక్కువ అభ్యున్నతిని సాధించింది నైజీరియా. పశ్చిమ ప్రాంతంలో టెలివిజన్ సౌకర్యం కూడా ఉన్నది- రోజూ గంటసేపు పాఠశాలల కార్యక్రమాలు ప్రసారమవుతయ్ ఇబదాన్ విశ్వవిద్యాలయంలో వెయ్యికంటే ఎక్కువమంది విద్యార్థులున్నారు జూరియాలో ఆధునిక ఇంజనీరింగ్ కళాశాల ఉన్నది.

విద్య విషయంలో ఇన్ని గట్టి పునాదులున్నా నైజీరియా చాలా పేద దేశమన్న వాస్తవాన్ని దాచిపెట్టడం అవివేకమే అవుతుంది. 1959 లో జాతీయ సంపద విలువ పౌ॥ 81,20,00,000 లు. సగటున పౌలుకు ఒక్కొక్క వ్యక్తి ఆదాయం పౌ॥ 25.30 లు. చేరువలోని ఘనా సగటు ఆదాయంలో సగం అన్నమాట. నైజీరియా అవసరాలు చాలాఎక్కువ- అవకాశాలు కూడా పుష్కలముగానే ఉన్నాయ్. ఆఫ్రికా అంతటిలో పెద్ద మార్కెట్‌గా నైజీరియా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయ్.

ఈమార్కెట్ ఎంతకొందరగా అభివృద్ధిచెందుతుందనేది విదేశాల నుంచి నైజీరియాకు లభించే ధనసహాయం- పెట్టుబడిమీద ఆధారపడి ఉంటుంది. ఆర్థికాభ్యున్నతి విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రపంచంలోని అభివృద్ధి చెందవలసిన దేశాలన్నింటిమాదిరిగానే నైజీరియాకు కూడా చాలాకాలం పడుతుంది. కనుకనే విదేశాలనుంచి పెట్టుబడి అవసరమవుతోంది.

విదేశాలనుంచి పెట్టుబడి లభించే అవకాశాలుకూడా ఆఫ్రికాలోని మిగతా ప్రాంతాలన్నింటికంటే నైజీరియాకు కొంచెం ఎక్కువగానే కనిపిస్తున్నయ్. విదేశాల పెట్టుబడులకు సమాఖ్య ప్రభుత్వమూ, మూడు ప్రాంతీయ ప్రభుత్వాలూ హామీయిచ్చినవి. జాతీయం చేయబోతున్నవి.

రాజకీయవికాసావకాశాలు:- పైన చెప్పిన హామీలు దేశంలో రాజకీయ పరిస్థితులపై చాలావరకూ ఆధారపడి ఉండవు. ఆవిషయంలో కూడా నైజీరియాగురించి భయపడనవసరంలేదు. రాజకీయ పరిస్థితులను తలక్రిందులు చేసేట్టులేవు రాజ్యాంగ నిబంధనలు. ఆ తరువాత మూడు పెద్ద రాజకీయ పక్షాలూ స్తిమితంగా సత్సంప్రదాయాలతో పనిచేస్తున్నయ్.

ప్రాంతీయాభిమానాలను అధిగమించి సమాఖ్య శ్రేయస్సాధనకు ప్రజలు ఎంతవరకు భక్తిగా కృషి చేస్తారనే దానిమీద నైజీరియా అభ్యున్నతి చాలావరకూ ఆధారపడి ఉంటుంది. లేకపోతే ప్రాంతీయ దృష్టి ఎక్కువై దేశమంతా ముక్కలూ చెక్కలూ కాగలదు. అటువంటి ప్రమాదమేమీ రాబోదనే నైజీరియా ప్రస్తుత నాయకుల వైఖరిని బట్టి అనిపిస్తోంది.

రాష్ట్రంలో గోధుమపంట

హైద్రాబాద్, జూలై 8

1959-60అంత్య అంచనానివేదికను బట్టి రాష్ట్రంలోగోధుమపంట 44,800 ఎకరాల విస్తీర్ణంలో వేయబడింది.గత సంవత్సరంయీపంటక్రిందవున్నభూమి విస్తీర్ణం 43800 ఎకరాలు. గతఐదేండ్ల సగటు విస్తీర్ణం 48200 ఎకరాలు. అంటే దీన్నిబట్టి ఈసంవత్సరం విస్తీర్ణం నిరుటిమీద 2 శాతం ఎక్కువగానూ, గడచిన ఐదేండ్లసగటు విస్తీర్ణం కన్న 7శాతం తక్కువగానూవుందన్నమాట

ఈపంట కృష్ణా, గుంటూరు, కర్నూలు, ఖమ్మం, హైదరాబాదు, నిజామాబాదు జిల్లాలలో నిరుటి విస్తీర్ణంలోనే వేయబడగా, మెదక్ జిల్లాలో మాత్రం తక్కువవిస్తీర్ణంలోనూ, మిగతాజిల్లాలలో ఎక్కువవిస్తీర్ణంలోనూ వేయబడింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈపంట పండిస్తున్న భూమివిస్తీర్ణం గణించదగినది గాదు.

కర్నూలు, అనంతపురం, హైద్రాబాదు, నిజామాబాదు. మెదక్, మహబూబునగరం, ఆదిలాబాదు జిల్లాలలో ఇది ముఖ్యమైన పంట. రాష్ట్రంలో పండించేపంట విస్తీర్ణంలో 90 శాతం పైజిల్లాలలోనే వేయబడుతూవుంది.

మొత్తం గోధుమ ఉత్పత్తి 4300 టన్నులు వుంటుందని అంచనా. నిరుటి ఉత్పత్తి 4200 టన్నులు గత ఐదేండ్ల సగటు ఉత్పత్తి 5200 టన్నులు. దీన్నిబట్టి యీయేటిఉత్పత్తి నిరుటికంటె 2శాతంఎక్కువగానూ, గతఐదేండ్ల సగటుకంటే 17శాతం తక్కువగానూ వుండేట్టు వెల్లడవుతుంది.

చంబల్ ప్రాజెక్టునుండి నీరు విద్యుచ్ఛక్తి

ఈ అక్టోబర్‌నుండి లభ్యం

భోపాల్, జులై 8

ప్రస్తుతం నిర్మాణంలోగల చంబల్ ప్రాజెక్టునుండి విద్యుచ్ఛక్తి నీరు ఈ సంవత్సరం అక్టోబర్‌నుండి ప్రజ ఉపయోగానికి లభ్యంకాగలదు.

చంబల్ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఈ మధ్య మధ్యప్రదేశ్ మంత్రి వి. వి. ద్రావిడ్ పరిశీలించి ప్రాజెక్టు నిర్మాణ ప్రగతిని చూచివచ్చారు.

సమస్యల పరిష్కారానికి సమ్మెలు సాధనాలు కారాదు

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు సంఘాధ్యక్షునివిజ్ఞప్తి

తెనాలి, జులై 3

జులై 11వ తేదినుండి దేశంలో సర్వవ్యాపితంగా సమ్మెచేయ సంకల్పించిన కేంద్ర ప్రభుత్వోద్యోగ సమాఖ్య నిర్ణయం పట్ల విచారాన్ని వ్యక్తం చేయుచూ, దేశాభివృద్ధి కార్యక్రమాలను, దేశరక్షణ వ్యవహారాలను, జాతీయాభివృద్ధిని, దేశ ఆర్థిక పరిస్థితిని, రాష్ట్రాలలోగల ఉద్యోగులజీవన స్థాయిని దేశంలో సామాన్య మానవుని స్థితిని అవగతంచేసుకొని, కేంద్ర ప్రభుత్వోద్యోగులు తలపెట్టినసమ్మెను విరమించి తద్వారా దేశాభ్యుదయ సాధనకు నెహ్రూజీకి అండదండగా నిలిచి, నవసామ్యవాదసమాజ వ్యవస్థాపనకు దోహదమొసగ విజ్ఞప్తి గావించుచూ గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రావిపాటి ఆంజనేయులుగారీ క్రిందివిధంగా తెలియజేయుచున్నారు.

"ప్రథమ పంచవర్ష ప్రణాళికను అమలుజరుపుకొని కొన్ని రంగాలలో కొంత అభివృద్ధిని సాధించుకొని, ద్వితీయప్రణాళికను చేబట్టి మరికొన్ని రంగాలలో అభివృద్ధిని సాధించుకుంటూ తృతీయ ప్రణాళికను చేబట్టి దేశాన్ని మరింతముందుకు తీసుకపోయేటందుకు సిద్ధపడుతూ వున్నాం. పారిశ్రామికంగా దేశం వెనుకబడి వుండటంచేత మనదేశం యితర దేశాలపై కొన్నివస్తువుల కొరకు ఆధారపడవలసివచ్చుటచే మేల్కాంచి, దేశములో పలుప్రాంతాలలో అనేక విధములైన భారీపరిశ్రమలను, లఘు పరిశ్రమలను నెలకొల్పుకుంటూ దేశావసరసామగ్రిని ఉత్పత్తి గావించుకొంటూ తద్వారా విదేశ వస్తువులదిగుమతి తగ్గించుకుంటూ జాతీయాదాయాన్ని పెంపొందించుకుంటూ వున్న విషయము సర్వజన విదితమే. ప్రణాళికలు వేసుకుంటూ ప్రజా అండదండలతో సహకారంతో ప్రజాభ్యుదయాన్ని సాధించుకుంటూ సర్వసౌకర్యాలను చేకూర్చుకొనుటలో నిమగ్నమైయున్నాం. కాని దేశావసరాలింకా తీరలేదు. నిరుద్యోగ సమస్య పరిష్కారంకాలేదు. ఆర్థికంగా వెనుకబడియున్న పరిస్థితులింకా మెరుగుపడలేదు. అంతేకాదు. అప్పుడప్పుడు కొన్ని విపరీత విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తూవుంది. యిది సంధియుగంకావటంచేత మనం అనేక యీతిబాధలకు లోనుకావలసి వస్తూవుంది దేశాభివృద్ధి తద్వారా జాతీయాభివృద్ధి యనునవి మనం సాధించవలసియున్న బృహత్తర కార్యక్రమాలని గమనించడం అవసరం యీ రెండింటిని సాధించలేనిచో దేశము ఛిన్నాభిన్నమై, ప్రజలు సర్వనాశనమైపోవుట తథ్యం.

ఇట్టి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య సమ్మెచేయ సంకల్పించుట విచారకరం. 'అవసరమైనంత మేరకు సాధ్యమైనంతవరకు ప్రభుత్వమువారు అన్ని తరగతుల ఉద్యోగులకు అనతి కాలంలోనే మేలు ఒనర్చ సర్వ ప్రయత్నములు సల్పుచుండ యిట్టిసమ్మెలు చేయ సంకల్పించటం దేశాసికనర్థమేగాక జాతీయాభివృద్ధికి ప్రధాన ఆటంకంకాగలదు. స్వరాజ్య దేశాలలో సమస్యలపరిష్కారానికి సమ్మెలు సాధనాలుకారాదన్న దే ముఖ్యాంశంగా యెంచి, శాంతియుత సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకొనుటయే శ్రేయోదాయకమని భావించి అందులకు ప్రయత్నించ ప్రార్థించుచున్నాను. పండిట్ నెహ్రూజీ తనయావజ్జీవితమును వెచ్చించుచూ మానవాభ్యుదయమునకై నిరంతర నిర్విరామక్రమ సల్పుచుండ మరొక ప్రక్క యిట్టి సమ్మెలుచేయ సంకల్పించుట దేశద్రోహకరచర్యయే కాగలదు. అంతేకాదు. సమ్మెయే తప్పనిసరియైనచో దేశంలోగల లక్షలాది సాంఘిక సేవకులు ముందుకు వచ్చి నెహ్రూజీకి అండదండగా నిలబడి సమ్మెదారులకు వ్యతిరిక్తముగా నిలబడవలసివచ్చు పరిస్థితులను కల్పించకదేశాభివృద్ధిదృష్ట్యా సమ్మెను విరమించి నవ సామ్యవాద సమాజవ్యవస్థాపనకు దోహదకారులు కావలసినదిగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి గావించుచున్నాను.

చిన్న పరిమాణంగల టెలివిజన్ రేడియో సెట్లు

నూతనఎలక్ట్రానిక్ ట్యూబ్ ఫలితం

న్యూయార్కు, జూలై 3

అయిదు ఎలక్ట్రాన్ ట్యూబులతో లేదా ఏడు ట్రాన్సిస్టర్లు చేసే పనిని నూతనంగా కనిపెట్టబడిన ఒక ఎలక్ట్రానిక్ పరికరం నిర్వహించటంమూలంగా రేడియోలు, టెలివిజన్ రిసీవర్లు, రికార్డు ప్లేయర్లను ఇప్పటికంటే చిన్న పరిమాణంలో తయారు చేయ వీలవుతుంది.

ఈ వాక్యూమ్ పరికరం, మినియేచర్ ఎలక్ట్రాన్ ట్యూబుకంటే చిన్నదిగానూ, ట్రాన్సిస్టర్‌కంటే పెద్దదిగానూ ఉంటుంది.

జెనరల్ ఎలక్ట్రిక్‌కంపెనీ తయారు చేసినఈకాంపాక్ట్రాన్‌లుశక్తిమంతంగా ఉంటవనీ, అయితే టెలివిజన్ పిక్చర్లు ట్యూబులకంటే తక్కువ శక్తితోనూ, పాకెట్ రేడియోల్లోని ట్రాన్సిస్టర్లకు బదులుగా వాడేటందుకు వీలులేకుండా పెద్దవిగానూ ఉంటవని ఆ కంపెనీప్రతినిధి ఐ.డి. డేనియల్స్ మంగళవారం నాడు పత్రికలవారికి తెలియజేశాడు.

"40ల్లలో ఉపయోగించే రేడియోలలో రెండుకాంపాక్ట్రాన్‌లు ఐయిదు ట్యూబులకు లేదా ఏడుట్రాన్సిస్టర్లకు సమానంగా ఉంటవి. స్టీరియో - హైఫైడెలిటీ అంప్లిఫయర్‌లో ఏడుకాంపాక్ట్రాన్‌లు 10 ట్యూబులకు లేదా 26 ట్రాన్సిస్టర్లకు సమానంగా ఉంటవి. నలుపు - తెలుపు టెలివిజన్‌లో 10 కాంపాక్ట్రాన్లు 15 ట్యూబులు, 3 డయోడ్లకూ లేదా 24 ట్రాన్సిస్టర్లు, 11 డయోడ్లకూ సమానంగాఉంటవి."

"ప్రస్తుతం వాడుకలోఉన్న మినియేచర్ ట్యూబులకంటే సుమారు 20 శాతం తక్కువ ధరకే ఈ కాంపాక్ట్రాన్‌లు లభించవచ్చును. ట్రాన్సిస్టర్లతో పోల్చిచూస్తే వీటిని ఉపయోగించటంవలన ఖర్చులో సగం కలిసివస్తుంది" అన్నారు శ్రీ డేనియల్స్.

హిందూ మహాసముద్ర రహస్యాలు

సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన సంశోధక నౌక "విత్యజ్" యీమధ్యనే ఒడెసాకు తిరిగివచ్చింది. దాదాపు యేడుమాసాలక్రితం యీ నౌక వ్లాడివోస్టోక్ నుండి బయలుదేరి ఒకఖగోళసంవత్సరంపాటు హిందూమహాసముద్రగర్భరహస్యాలను సంశోధించింది వివిధరకాల సముద్రపరిశోధనలను కొనసాగించటంకోసం మేము 80 000 మైళ్ళు "విత్యజ్"లో పయనించాము. అప్పుడప్పుడు మేము యీపరిశోధనలకోసం లంగరువేసి సముద్ర పరిశోధనా కేంద్రాలనెలకొల్పుతూ ఉండేవాళ్లం. ఆసియాతీరాలనుండి దక్షిణధ్రువంవరకూ, ఆస్ట్రేలియానుండి సింహళం, భారతదేశాలవరకూ భారతదేశంనుండి పశ్చిమదిశగా మెడగాస్కర్, ఆఫ్రికాతీరాలవరకూ అనేక పర్యాయాలు అక్షాంశ, రేఖాంశాల మీదుగా మేముప్రయనించాము, అనేక వస్తువులను సేకరించాము. మేమునెలకొల్పిన 247సముద్రపరిశోధక కేంద్రాలలో సేకరించిన సమాచారం ప్రపంచంలోని మహాసముద్రాలలో ఒకటయిన హిందూమహాసముద్రానికిసంబంధించిన అనేకవిషయాలను వెల్లడిస్తుంది.

అన్నిటికంటే వింతయిన విషయం యేమిటంటే, ప్రతిసంవత్సరం వందలాది నౌకలుఅన్నిదిశలలోనూ పయనించేయీమహాసముద్రంగురించిమనకు ఇటీవలివరకు యేమీతెలియనే తెలియదు. ఇప్పుడే దానికిసంబంధించిన కొన్నిరహస్యాలు బయటపడుతున్నాయి. "విత్యజ్" సంశోధకనౌకలో మేము ఆస్ట్రేలియా, ఆసియా, ఆఫ్రికాలను చుట్టిన యీమహాసముద్ర జలాల్లో అనేక ముఖ్యమైన పరిశోధనలు జరిపాము. సముద్రపు అట్టడుగుకు సంబంధించిన కొత్తసమాచారాన్ని చాలాసేకరించాము. ఇంతవరకూ మనకు తెలియని వందరకాల జంతువులనూ, చేపలను కనుగొన్నాము.

మేము సంశోధించిన అనేకచోట్ల చాలాలోతుగనపర్వతశ్రేణులను,విడిగా ఉన్న పర్వతాల శిఖరాలనూ కనుగొన్నాము.ఆపర్వతాలదిగువసముద్ర జలప్రవాహం యెంతవేగంగా ఉంటుందంటే, ఏమాత్రం ఏటవాలుఉన్నా అక్కడిబురద కొట్టుకొనిపోతుంది. ఇటువంటిస్థలాల్లో మేము కొన్ని "సమాధు"లను కనుగొన్నాము. ఇప్పుడు పూర్తిగా అంతరించిపోయిన రకాల జంతువులు, చేపల అవశేషాలను మేము యీ "సమాధుల"లోంచి సేకరించాము. ప్రాచీనకాలపుషార్క్ చేపలపండ్లు ఇలానే దొరికాయి.

ముగ్గురు భారతీయ విజ్ఞానశాస్త్రవేత్తలు- ప్రఖ్యాత జీవశాస్త్రజ్ఞుడూ "యుగెస్కో" సాగరపరిశోధనల సంఘం సభ్యుడు అయిన డా॥ ఎన్.ఆర్. ప్రసాద్, జలశాస్త్రజ్ఞుడు అయ్యర్, ది. రాజు, ఎమ్ ఎస్. సి- మాతో కలసి పశ్చిమమండలంలో జరిగిన పరిశోధనలలో పాల్గొన్నారు.

పశ్చిమమండలంలో భూమధ్యరేఖను ఆరవపర్యాయం దాటుతున్నప్పుడు మేము దాదాపు ఐదు కిలోమీటర్లలోతున మామూలు ఉండే సముద్రపుబురదక్రింద రెండుమీటర్ల మందంపొరయిసుకను కనుగొన్నాము బహుశఅది కొన్నియుగాలక్రితం నీటిలోకి మునిగిపోయిన లెమురియా అనే ప్రాచీన ఖండమయి ఉంటుంది. ఈ ఖండానికి సంబంధించి యిప్పుడు మిగిలి ఉన్నదల్లా ఆఫ్రికా తీరంలోని కొన్ని చిన్న దీవులే. ఈ ప్రాంతంలో పరిస్థితులు అనుకూలముగాఉండటంవల్ల అనేక రకాల సముద్ర జంతువులు, చేపలు నివసిస్తున్నాయి.

దిగానూ, ట్రాన్సిస్టర్‌కంటే పెద్దదిగానూ ఉంటుంది.

జెనరల్ ఎలక్ట్రిక్‌కంపెనీ తయారు చేసినఈకాంపాక్ట్రాన్‌లుశక్తిమంతంగా ఉంటవనీ, అయితే టెలివిజన్ పిక్చర్లు ట్యూబులకంటే తక్కువ శక్తితోనూ, పాకెట్ రేడియోల్లోని ట్రాన్సిస్టర్లకు బదులుగా వాడేటందుకు వీలులేకుండా పెద్దవిగానూ ఉంటవని ఆ కంపెనీప్రతినిధి ఐ.డి. డేనియల్స్ మంగళవారం నాడు పత్రికలవారికి తెలియజేశాడు.

"40ల్లలో ఉపయోగించే రేడియోలలో రెండుకాంపాక్ట్రాన్‌లు ఐయిదు ట్యూబులకు లేదా ఏడుట్రాన్సిస్టర్లకు సమానంగా ఉంటవి. స్టీరియో - హైఫైడెలిటీ అంప్లిఫయర్‌లో ఏడుకాంపాక్ట్రాన్‌లు 10 ట్యూబులకు లేదా 26 ట్రాన్సిస్టర్లకు సమానంగా ఉంటవి. నలుపు - తెలుపు టెలివిజన్‌లో 10 కాంపాక్ట్రాన్లు 15 ట్యూబులు, 3 డయోడ్లకూ లేదా 24 ట్రాన్సిస్టర్లు, 11 డయోడ్లకూ సమానంగాఉంటవి."

"ప్రస్తుతం వాడుకలోఉన్న మినియేచర్ ట్యూబులకంటే సుమారు 20 శాతం తక్కువ ధరకే ఈ కాంపాక్ట్రాన్‌లు లభించవచ్చును. ట్రాన్సిస్టర్లతో పోల్చిచూస్తే వీటిని ఉపయోగించటంవలన ఖర్చులో సగం కలిసివస్తుంది" అన్నారు శ్రీ డేనియల్స్.

చిత్రసీమ

పాపం! ముక్కామల!

పాపం! ముక్కామలకు బాగా దెబ్బలు తగిలాయి. నెత్తురోడిపోకూ లేవలేక పడిపోయాడు. ఇంత పనీ చేసిందీ జగ్గయ్య! ఎక్కడ ముక్కామల, ఎక్కడ జగ్గయ్య! అయితేయేం? న్యాయమే జయిస్తుంది. గనుక హీరో జగ్గయ్య చేతిలో విలన్ ముక్కామల చిత్తయి పోయాడు, కదల్లేక పడిపోయాడు. ఇదంతాచూసిన ఆడకూతురు హీరోయిన్ జమున గాభరాపడింది. పారిపో దామని జగ్గయ్య చెయ్యి పట్టుకు లాగింది. ఇద్దరూ పారిపోయారు. వాళ్లలా పోయారో లేదో పోలీసు బలంవచ్చి ఆ రౌడీ గ్యాంగు "డెన్" అంతా సోదాచేసి లేవలేక పడి పోయిఉన్న పాత కె. డి. ముక్కామలను అరెస్టుచేసి తీసుకపోయారు. వాళ్ళు వెదకవచ్చిన జగ్గయ్య దొరకనే లేదు!

ఈ ఘట్టం అంతా ఒక ట్రాలీషాట్‌గాను ఒక లాంగ్ షాట్‌గాను సారథీ స్టుడియోస్‌లో చిత్రించారు ఒక రోజున. హైద్రాబాద్ ముపీస్‌వారి "జల్సారాయుడు" చివరి ఘట్టాలు తీస్తున్నారు దర్శకుడు శ్రీ తాపీ చాణక్యం. క్లయిమాక్స్ స్టంట్ సీన్లు మాట్ చేశారు. మొత్తం ఫిలిం షూటింగ్ యీ నెల రెండోవారంలోగా పూర్తి చేయాలని కృత నిశ్చయంగా ఉన్నట్లు చెప్పారు నిర్మాత శ్రీ గంగాధరరావు.

స్టుడియోలో ప్రవేశించేసరికి "డెన్" సెట్‌మీద రౌడీలంతాపడి దొర్లుతున్నారు. అంతకు మునుపు "స్టంట్" జరిగినట్లు మంచం, కుర్చీలు, పిపాలూ గజిబిజిగా పడివున్నాయి. సెట్‌మీదికి పిలిచేందుకు ముందు లభించిన కాస్సేపు ఖాళీలో జమున చదరంగంమీద మనస్సు లగ్నం చేసింది. ముక్కామల సిగరెట్‌మీద సిగరెట్ పీలుస్తున్నాడు. ఎడిటింగ్‌లో చక్కని టెంపో చేకూరి చివరిక్లాసు ప్రేక్షకులు ఈలలువేసే పలుపారుకు కారణమయ్యే స్టంట్ సీన్లు చాల పేలవంగా, విసుగుబాటు కలిగిస్తూ ఉంటాయి షూటింగ్‌లో. అయితేయేం దర్శకుడి నిశితదృష్టి, ఎడిటర్ కత్తెర యీ పేలవత్వాన్ని అద్భుతరసంగా మార్చగలుగుతాయి.

ఇంతకూ "జల్సారాయుడు" చిత్రములో రెండుప్రధాన పాత్రలకు స్థానికుల్ని బుక్‌చేశారు. వారు: ముక్త, లక్ష్మణరావు. ఇంకా చిన్న చిన్న పాత్రలు - స్థానికులు నిర్వహించినవి- చాలా ఉన్నాయి. బహుశా ఆగస్టు ఆఖరుకు చిత్రం విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

గ్రాఫిక్ ఫిలిమ్ మాదిరి ఉంటయ్ యీ పరికరాలు. రేడియో ధార్మిక శక్తి ఆ నల్లకాగితంలోకి పోయి ఫిల్మును "ఎక్స్‌పోజ్" చేస్తుంది- వెలుతురు మారిగా. ఆ తరువాత ఆ ఫిలిమ్‌ను "విస్తృతం" చేస్తే,దానిని తగిలించుకున్నవారికి ఎంత రేడియో ధార్మిక శక్తి సోకినదీ తెలుస్తుంది.

ఇటువంటి భద్రతలు చాలా ఉన్నయ్ బ్రిటన్‌లో. మరి అణుశక్తి వినియోగం చాలా ఎక్కువవుతోంది దేశంలో. ఇప్పటి ప్రమాద నిరోధక యేర్పాట్లు చాలనట్టు కనిపిస్తుంది. పనివారికి కీడు రాకుండా రేడియో ధార్మిక శక్తి వస్తువులను తయారు చేసే పద్ధతులను చెప్పగల శాస్త్రవేత్తలు తగినంతమంది దొరకడంలేదు. ఇటువంటి శాస్త్రవేత్తలు ఎంతమంది అవసరం? వారికి ఎటువంటి శిక్షణ అవసరం అనే అంశాలను సర్ డుగ్లాస్ పీల్ అధ్యక్షతన నియమితమైన ప్రత్యేక నిపుణుల సంఘం ప్రస్తుతం పరిశీలిస్తోంది. ఇక పది సంవత్సరాలలో యీ పరిశ్రమ చాలా అభివృద్ధిచెందుతుంది. ఇటువంటి శాస్త్రవేత్తలు అప్పటికి 11,000 మందైనా అవసరమవుతారని ఆ సంఘం ఇటీవల ప్రకటించిన నివేదికలో ఉన్నది.

చేసేదేమిటో తెలిసి చేసేనారి చేతులలో రేడియో ధార్మికశక్తి ప్రయోజనకరమైనదే. ప్రమాదము లేదు. పైన వివరించిన సంఘం నివేదికలోని సిఫార్సులను అమలుజరిపి యీ పరిశ్రమలో ప్రమాదాలనూ, "ప్రజాసామాన్యం" భయాలనూ నివారించుతారని ఆశించుదాము.

డా॥ టి. ఎ. మాగ్రెగరసన్

ప్రకటన

మలక్‌పేట రైల్వేస్టేషను యెదురుగా రైల్వేలైను ప్రక్క మరియు శ్రీమతి డి. కమలమ్మ W/o కోటప్ప గారి క్రొత్త బిల్డింగుకు ఉత్తరమునగల శ్రీ జి. మల్లారెడ్డి S.E.O నారాయణ్‌ఖేడ్, జిల్లా మెదక్ గారి స్వంతప్లాటు నెం. 11 మూడువందల గజములు గలది నేను కొనుటకు గాను ఒడంబడిక చేసికొని బయానా యిచ్చినాను. కావున యీ పత్రిక ద్వారా సమస్త జనులకు తెలియజేయునదేమనగా సదరు 11 నెంబరు గల ప్లాటు నేను కొనుటకు యెవరికైనయేమైన చట్టరీత్యా హక్కు ఉన్నయెడల యీ ప్రకటన ప్రకటించిన తేదీనుండి వారముదినముల లోపల నాకు తగు ఆధారములతో చూపించగలరు. గడువు దాటినట్టు చట్ట ప్రకారము నా పేర రిజిస్ట్రి చేయించుకొనగలను. తర్వాత యెవరి ఏలాటి ఆక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు

బషీర్‌బాగ్, హైదర్‌గూడరోడ్, హైద్రాబాద్-ఆం.ప్ర. } పి. వేంకటస్వామి, S/o రామస్వామి, C/o గోలకొండ పత్రిక.

మంచివార్త మంచివార్త

గొప్ప తగ్గింపు రేట్లు

మార్కెట్ రేట్లకన్న చవుకలో తాజాస్వీట్లు,

కారపు వస్తువులు మీకు ఎల్లప్పుడు

ఆగ్రా మిఠాయిఘర్ అండ్ రెస్టారెంట్‌లో

(మార్కెట్ రోడ్, సికింద్రాబాద్; ఫోన్: 74677)

లభిస్తుంటే అధికంగా ఖర్చు పెట్టడం ఎందుకు?

ఒకసారి వచ్చి చూడండి

మా ప్రత్యేకతలు:

ఆగ్రాపేడా, అంగూరీపిత్తా, అమ్‌బర్ఫీ, సంత్రాబర్ఫీ, పిస్తాబర్ఫీ, పంజాబ్‌బర్ఫీ, సేవ్‌క్రీమ్, కేసరికలకండ, రసగుల్లా, రసమలాయి, సోన్‌పట్టి, లడ్డూమలాయ్, లడ్డూమోతీచూర్, దాల్‌మోట్‌కాజూ, సమోసాకచోరీ.

(A. A)

ప్రకటన

ఎక్సైజు సూపరింటెండెంటు కార్యాలయం,

నిజామాబాదు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

1960-61 (1870 వ ఫసలీ) వ సంవత్సరం బాబతు ఈ జిల్లా అబ్కారి వేలములు, నిజామాబాదు టౌన్‌హాల్ వద్ద 18-7-1960 తేదీ నుంచి 21-7-1960 తేదీవరకు జరుగగలవు. వేలములో పాల్గొనదలచినవారు అందుకు సంబంధించిన వివరములను నిజామాబాదులోని జిల్లా ఎక్సైజు సూపరింటెండెంటు కార్యాలయం నుంచి తెలుసుకోవచ్చును.

(సం) ఎక్సైజు సూపరింటెండెంటు,

నిజామాబాదు జిల్లా.

నోటీసు

ఇందుకు సంబంధించిన వారందరికీ తెలియబరచునదేమనగా-శ్రీ శ్రీ వల్లభవ్యాస్ 25 జూన్ 1960 నుండి మా ఉద్యోగములోలేరు. 25 జూన్ 1960 తరువాత ఆయనతో ఎవరుగాని ఏవైనా లావాదేవీలు ఉంచుకున్నట్లయితే దానికి వారే బాధ్యులు; ఆ లావాదేవీలకు కంపెనీ ఏ మాత్రం బాధ్యత వహించదు.

హైద్రాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్.

(ఎ ఎ.) ఇండస్ట్రియల్ ఏరియా, హైద్రాబాదు 1

నేటి రాత్రి నేటి రాత్రి

అలంకార్ చిత్రా సమర్పించు

సర్‌హద్

తా: దేవానంద్, సుచిత్రాసేన్, రాగిణి, అన్వర్, సజ్జన్,

జమ్‌ఖుద్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-45 గం॥

శోక్ హైద్రాబాద్. ప్యారడైజ్ (పర్‌కండిషన్‌డ్)సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-45 గం॥

(Trupix) చిత్రకళాపిక్చర్స్ విడుదల.

8 వసంయుక్త వారము

జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

కమల్ చిత్రా రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

కమాల్ ఆమోహిస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ఓంప్రకాష్, నాదిరా, పద్మిని.

రాయల్

హైద్రాబాద్.

నేడు, 3 ఆటలు:

3-15, 6-15, 9-30.

మంగళవారం 5-7-60 4 ఆటలు: 12-15, 3-15, 6-15 మరియు 9-30.

మినర్వా

సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు; 6-15 మరియు 9-30.

మంగళవారం 5-7-60, 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

16వ మహత్తర వారము

గురుదత్ ఫిల్మ్స్ వారి

చౌధ్వీకా చాంద్

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అలంకార్ సికింద్రాబాద్.

జ్యోతి డిస్ట్రిబ్యూట